www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్ | 18.04.2024 |
సంపుటి:2 సంచిక: 187

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

# నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ షురూ

- 25 వరకు చివరి తేదీ
- 26న పరిశీలన..29న ఉపసంహరణ
- తెలంగాణలో 17 స్థానాలకు ఎన్నికలు
- ఏపీలోను అసెంబ్లీ, లోక్‌సభ నోటిఫికేషన్
- 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలకు..

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలుగు రాష్ట్రాల్లో నేడు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఏపీలో 25 లోక్‌సభ, 175 అసెంబ్లీ స్థానాలకు, తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. నేటి నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ నెల 25 లోపు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ వేసేందుకు అవకాశం ఉంటుంది. పబ్లిక్ హాలిడేలు, సెలవు దినాల్లోనూ నామినేషన్లు స్వీకరిస్తారు. దీంతో నామినేషన్ పత్రాలు సిద్ధం చేసుకుంటున్నారు అభ్యర్థులు.. నామినేషన్లు వేయడానికి వచ్చే అభ్యర్థుల వాహనాలను 200 మీటర్ల దూరంలోనే అధికారులు నిలిపివేస్తారు. అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే నామినేషన్ కేంద్రంలోకి అనుమతిస్తారు. హైదరాబాద్, విజయవాడలోనూ రేపటి నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభంకానుంది. హైదరాబాద్ లోక్‌సభ పరిధిలో నామినేషన్లకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎన్నికల నేపథ్యంలో నగరంలో ప్రత్యేక నిఘా పెట్టినట్టు అధికారులు స్పష్టం చేశారు.

### ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎన్నికల షెడ్యూల్ ఇలా..

ఏప్రిల్ 18 – నామినేషన్ల స్వీకరణ
ఏప్రిల్ 25 – నామినేషన్లకు చివరి తేదీ
ఏప్రిల్ 26 – నామినేషన్ల పరిశీలన
ఏప్రిల్ 29 – నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ
మే 13 – పోలింగ్
జూన్ 4 – ఎన్నికల ఫలితాలు.

తెలుగు రాష్ట్రాల్లో మే 13న ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు సైతం మే 13న జరగనున్నాయి. నాలుగో దశలో 96 స్థానాలకు పోలింగ్ జరగనుంది. మే 13న ఆంధ్రప్రదేశ్, బీహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికలు జరుగుతాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఎన్నికల ఫలితాలను జూన్ 4వ తేదీన ప్రకటించనున్నారు.





# బాలరాముడికి సూర్యతిలకం

- అయోధ్యలో అద్భుత దృశ్యం
- అంబరాన్నంటిని సంబురాలు
- అయోధ్యకు పోటెత్తిన జనం
- భద్రాచలంలో వైభవంగా కల్యాణం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య ఆలయంలో ఈసారి శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాయి. శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత తొలి నవమి ఇదే కావడంతో అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. స్వామి దర్శనం కోసం దేశవిదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదిటిపై కన్పించిన 'సూర్య తిలకం'తో భక్తజనం పరవశించిపోయారు. అధునాతన సాంకేతికత సాయంతో సూర్యకిరణాలు గర్భగుడిలోని రాముడి విగ్రహం నుదుటిపై తిలకం వలే 58 మిల్లీమీటర్ల పరిమాణంలో కొన్ని నిమిషాల పాటు ప్రసరించాయి.

### అద్దాలు, కటకాలతో..

మూడో అంతస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు ప్రసరించేలా అయోధ్య ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఒక పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపులోపలికి కాంతి ప్రసరించి తిలకంగా కన్పించింది. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్(ఐఐఏ) శాస్త్రవేత్తలు, పరిశోధకుల సాయంతో కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ(సీబీఆర్ఐ) శాస్త్రవేత్తలు ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు.

### ప్రతి శ్రీరామనవమి రోజున వచ్చేలా..

ప్రతి శ్రీరామ నవమి రోజున శ్రీరాముడి విగ్రహంపై ఈ తిలకం దిద్దేలా ఏర్పాట్లు చేశారు. అయితే, ఏటా సూర్యకిరణాలు అక్కడే ఎలా పడతాయి? వాతావరణంలో మార్పులు వస్తుంటాయి కదా? గ్రహాల పరిభ్రమణం, సమయం ఒకేలా ఉంటుందా? అన్న ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. ఈ సమస్యను అధిగమించేందుకు గడియారంలో ముల్లులు తిరిగేందుకు ఉపయోగించే పరిజ్ఞానం తరహాలో గేర్ టీత్ మెకానిజం వినియోగించారు. సూర్యకాంతిని గ్రహించే పరికరం వద్దే మరో పరికరం ఉంచారు. ఇది కాంతిని గ్రహించే అద్దాన్ని 365 రోజులు స్వల్పంగా కదుపుతూ ఉంటుంది. మళ్లీ నవమి రోజు వారు అనుకున్న చోటుకు తీసుకొస్తుంది. అంతకుముందే ఏటా శ్రీరామనవమి వచ్చే కాలాన్ని సెకన్లతో సహా లెక్కలు వేశారు. ఈ లెక్కల సాయంతో సూర్యకిరణాలు ప్రసరింపజేసే పరికరాలు, వ్యవస్థను రూపొందించారు. ఈ వ్యవస్థ 19 ఏళ్లు నిరాటంకంగా పనిచేస్తుంది. ఆ తర్వాత మరోసారి సమయాన్ని సరిచేయాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.



### భద్రాచలంలో వైభవంగా కల్యాణం

శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా మైదానంలో ఈ వేడుక నిర్వహించారు. భక్తుల జయజయధ్వానాల నడుమ అభిజిత్ లగ్నంలో కల్యాణ క్రతువును వేదపండితులు పూర్తిచేశారు. భద్రాచలం పుర వీధులన్నీ శ్రీరామ నామస్మరణతో మార్మోగాయి. తెలంగాణ ప్రభుత్వం తరపున సీఎస్ శాంతి కుమారి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

# ఎంపీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉండదు

- ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాదు
- మెదక్ లోనూ ఓడిస్తాం..
- బీఆర్ఎస్ పార్టీలో మిగిలేది ముగ్గురే
- కేసీఆర్, హరీశ్, కేటీఆర్ జైలుకే..
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కల్వకుంట్ల కవిత చేసిన పనికి తెలంగాణ ప్రజలకు కేసీఆర్ క్షమాపణలు చెప్పాలన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. అలాగే, మెదక్‌లో ఎన్ని కోట్లు ఖర్చు చేసిన బీఆర్ఎస్ గెలవలేదని జోస్యం చెప్పారు. కాగా, మంత్రి కోమటిరెడ్డి బుధవారం నల్లగొండలో మీడియాతో మాట్లాడుతూ..'ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం హాస్యాస్పదం. మేము గేట్లు తెరిస్తే బీఆర్ఎస్‌లో ఒక్కరు మిగతా 2లో

# డీఎస్సీ పోటీ పరీక్షపై టీ-శాట్ స్పెషల్ లైవ్ ప్రోగ్రామ్స్

## సీఈవో వేణుగోపాల్ రెడ్డి వెల్లడి

వివరాలు 2లో

# కనీసం మంచినీళ్లైనా ఇవ్వండి

- రాష్ట్రంలో తాగునీటి కష్టాలు ఎదుర్కయాయి
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను రోడ్డెక్కేలా చేసింది
- సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు



వివరాలు 2లో





# ఓటుకు నోటు కేసుపై నేడే విచారణ


- చంద్రబాబును నిందితుడిగా చేర్చాలని కోరిన ఆర్కే
- కేసును ఎందుకు సాగదీస్తున్నారు
- వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి

వివరాలు 2లో

# కలుషిత ఆహారం తిని విద్యార్థులు మృతి

## అస్వస్థతకు గురైన విద్యార్థులలో ప్రశాంత్ మృతి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** భువనగిరి సాంఘిక సంక్షేమ పాఠశాల వసతి గృహంలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థులలో ప్రశాంత్ అనే విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. జిల్లాకు చెందిన పోచంపల్లి మండలం జిబ్లిక్‌పల్లికి చెందిన మహేష్ కుమారుడు ప్రశాంత్ ఆరోతరగతి చదువుతున్నాడు. ఈ నెల 12 న కలుషిత ఆహారం తిని 30 మంది విద్యార్థులకు వాంతులు, విరోచనాలు కావడంతో సిబ్బంది విద్యార్థులను చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. దీనిలో ప్రశాంత్ అనే విద్యార్థి పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వారం రోజులుగా మృత్యువుతో పోరాడి మంగళవారం రాత్రి ప్రాణాలు కోల్పోయాడు. హాస్టల్ నిర్వాహకుల నిర్లక్షంతో తమ కొడుకుని



అస్వస్థతకు గురైన విద్యార్థులలో ప్రశాంత్ మృతి

కోల్పోవాల్సి వచ్చిందని మృతిని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. అస్వస్థతకు గురైన విద్యార్థులు ప్రస్తుతం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో ముగ్గురు, ఉస్మానియా ఆసుపత్రిలో ఇద్దరు, భువనగిరి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఏడుగురు చికిత్స పొందుతున్నారు. మిగిలిన వారు కోలుకోవటంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. ఘటన వివరాలు తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పందించారు. చనిపోయిన విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం తరుపు నుంచి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని అక్కడి వైద్యులకు సూచించారు. సాంఘిక సంక్షేమ పాఠశాల హాస్టల్ను సందర్శించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై భువనగిరి సాంఘిక సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీరాముల శ్రీనివాస్, సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మిలను సస్పెండ్ చేశారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్గా వైస్ ప్రిన్సిపాల్ రాముకు బాధ్యతలు అప్పగించారు.

# మాదిగలు పార్లమెంటుకు పోవద్దా?

- కేసీఆర్ ను గద్దె దించింది మేమే
- మాకు ఎంపీ సీట్లు ఎందుకు ఇవ్వడం లేదు
- ఇంతవరకు ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ ఇవ్వలేదు
- రేపు ఒకరోజు దీక్ష చేస్తున్నా.. మోత్కుపల్లి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగ సామాజిక వర్గానికి టిక్కెట్ కేటాయించకపోవడంపై సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు ఆవేదన వ్యక్తం చేశారు. టికెట్ దక్కలేదని నాకు బాధ లేదు నా జాతికి అవమానం జరుగుతుందన్నారు. పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇవ్వడం కాదు ఎలాంటి న్యాయం జరుగుతుందో కనిపిస్తుందన్నారు. ఇది దళిత జాతికి అవమానమని.. సరి చేసుకోక పోతే మూల్యం తప్పదని హెచ్చరించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోనే ఉన్న మోత్కుపల్లి నర్సింహుపు.. తాను కాంగ్రెస్ లోనే ఉంటా పార్టీ మారే ఉదేశం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు అన్యాయం జరుగుతుంది.. మా జాతి హక్కు మాకు ఇవ్వటం లేదన్నారు. పార్టీలో అంటరాని వారీగా మమల్ని చూస్తున్నారని.. బీజేపీ, బిఆరెస్ రెండేసి టికెట్స్ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ ఎన్ని ఇచ్చిందని ప్రశ్నించారు. అటెండర్ పోస్టులు ఇచ్చి గొప్పగా చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. మందకృష్ణ మాదిగ మాట్లాడిన దాంట్లో తప్పు ఎం లేదన్నారు. మా పార్టీ కి నష్టం జరగాలని నేను మాట్లాడటం లేదని.. గతం లో ఎంతో మంది ముఖ్యమంత్రులను చూసా .. ఎప్పుడు మాదిగలకు అన్యాయం జరగలేదన్నారు. కేసీఆర్ ని గద్దె దించిందే మాదిగలని.. 17నియోజకవర్గాల్లో పార్టీకి నష్టం జరుగుతుందన్నారు. కడియం శ్రీహరి ఏ కులామో ఆయనకె తెలీదని.. అయన ఓడిపోవడం పక్కా అని జోస్యం చెప్పారు. ఒక్కో కుటుంబలో ఇద్దరిదరికి టికెట్ ఇచ్చారు మాదిగ మిగతా 2లో

## మాదిగలు పార్లమెంటుకు పోవద్దా?

మొదటిపేజీ తరువాయి

వాళ్లు ఎం పాపం చేశారని మోత్కుపల్లి ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి కావాలని కోరుకున్న వ్యక్తి ని తానని.. తన మాటకు రెస్పెక్ట్ లేదు .. ఇంతవరకు సీఎం అపాయింట్మెంట్ లేదన్నారు. జరగబోయే పరిణామాలకు రేవంత్ రెడ్డి దే బాధ్యతని స్పష్టం చేశారు. జితేందర్ రెడ్డి ఇంటికి పోయి రాత్రికి రాత్రికి పార్టీలో జాయినింగ్ వెంటనే పదవి ఇచ్చారని.. తాము మాదిగ వలమనే కదా చిన్న చూపు అని ప్రశ్నించారు. మాదిగ వారు పార్లమెంట్ కి పోవొద్దా.. మేము మాట్లాడొద్దా అని మోత్కుపల్లి ప్రశ్నించారు. రాహుల్, సోనియా గాంధీ చెప్పేది ఒకటి ఇక్కడ జరిగేది ఒకటన్నారు. సర్వేలు అన్ని బోగస్, ముఖ్యమంత్రి ఎవరికీ అనుకుంటే వారికీ టికెట్ వొస్తుందన్నారు. ఇప్పటికైనా తేరుకొకపోతే..పార్టీకి నష్టం కలుగుతుందన్నారు. రేపు ఇదే అంశం పై ఒక్క రోజు దిక్ష చేస్తున్నానని మోత్కుపల్లి ప్రకటించారు. మాదిగ సామాజికవర్గం అయిన కడియం శ్రీహరి కుమార్తెకు వరంగల్ టిక్కెట్ ఇచ్చారు. అయితే ఆయన ఉపకులానికి చెందిన వారు. అదే సమయంలో ఆయన బీఆర్ఎస్ నుంచి వచ్చి చేరగానే టిక్కెట్ కేటాయించడంతో కాంగ్రెస్ నేతల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

## ఓటుకు నోటు కేసుపై నేడే విచారణ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఓటుకు నోటు కేసుపై గురువారం సుప్రీం కోర్టులో విచారణ జరగనున్నదని వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తెలిపారు. 2015లో ఓటుకు నోటు కేసులో చంద్రబాబునాయుడు అడ్డంగా దొరికారని చెప్పారు. దీంతో చంద్రబాబు 2017లో సుప్రీం కోర్టులో కేసు వేశారని గుర్తుచేశారు. ఏడేళ్లయినా విచారణ జరగకపోతే ఇక సామాన్యులకు ఏమి న్యాయం జరుగుతుందని వ్యాఖ్యానించారు. ఓటుకు నోటు కేసులో తెలంగాణ ఏసీబీ ఈ కేసును సరిగా విచారణ చేయడం లేదని, అందుకే ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేయాలని కోరారు. ఈ కేసులో చంద్రబాబును నిందితుడిగా చేర్చాలని కోరారు. ఈ కేసుకు సంబంధించి మత్తయ్య, సెబాస్టియన్ కూడా సుప్రీం కోర్టును ఆశ్రయించారన్నారు. ఇన్ని కేసులున్నా చంద్రబాబు సిగ్గు, లజ్జా లేకుండా బుకాయిస్తున్నారని, ఏడేళ్ళయినా చిన్న కారణాలతో కేసును సాగదీస్తున్నారని విమర్శించారు. రెడ్ హ్యాండెడ్‌గా ఆడియో, వీడియోలో దొరికినా దొరలా తిరుగుతున్నారని, నోట్ల కట్టలతో దొరికిన వ్యక్తి తెలంగాణకు సీఎం అయ్యారని, నోట్లు పంపిన వ్యక్తి సీఎం కావాలని తిరుగుతున్నారని ఆరోపించారు. ఓటుకు నోటుకు సంబంధించి అయిదు కేసులు సుప్రీంకోర్టులో ఉన్నాయని తెలిపారు.

## కనీసం మంచినీళ్లైనా ఇవ్వండి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో తాగునీటి కష్టాలు ఎదురయ్యాయని సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వంలో ఇలాంటి దుస్థితి, దృశాలు ఎప్పుడూ కనిపించలేదన్న మాజీ మంత్రి, మారుమూల తండాల్లోనూ మిషన్ భగీరథ జలధార సమృద్ధిగా వచ్చేదని గుర్తు చేశారు. ప్రజలకు మంచినీరు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు పంటలకు సాగునీరు ఎలాగూ ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ప్రజలకు గొంతు తడుపుకోడానికి మంచినీళ్లైనా ఇవ్వాలని కోరారు. రాష్ట్రం గొంతెండిపోతున్నదన్న ఆయన, గుక్కెడు మంచి నీళ్ల కోసం ప్రజలు రోడ్లెక్కుతున్నారని పేర్కొన్నారు. ఖాళీ బిందెలతో ధర్నాలు చేస్తున్నారని, ట్యాంకర్ల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. గత కాంగ్రెస్ పాలనలోని నీటి కష్టాలు మళ్లీ మొదలయ్యాయని హరీశ్ రావు అన్నారు.

కొత్తగా బోర్లు వేసుకునే పరిస్థితి వచ్చిందన్న హరీశ్ రావు, గడ్డి కేంద్రాలను పెట్టి పశువులను కాపాడుకునే స్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో కరవే లేదని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ తీరుతో నిరుద్యోగం, ఆకలి, పేదరికం అన్నీ పెరిగాయని హరీశ్రావు ఆరోపించారు. దేశంలో పెరిగిన ధరలతో పేదవాళ్లు బతికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలిస్తామని భారతీయ జనతా పార్టీ నిరుద్యోగ యువతను మోసం చేసిందని మండిపడ్డారు. బీజేపీకి చెప్పుకోవడానికి పథకాలే లేవన్న ఆయన, మోదీ సర్కార్ రాష్ట్రానికి ఒక్క మెడికల్ కళాశాల అయినా ఇచ్చిందా అని ప్రశ్నించారు. ఈ నెల 11న బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొన్న మాజీమంత్రి హరీశ్ రావు, నీటి కష్టాలను వివరిస్తూ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ వచ్చిందని, కరవు మొదలైందని, రైతులకు మళ్లీ కష్టాలు మొదలయ్యాయని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు వంద రోజుల్లో 6 గ్యారంటీలన్నారని, కానీ అమలు కాలేదని విమర్శించారు. గడువు దాటినా హామీల అమలుపై ధ్యాసే లేదని దుయ్యబట్టారు. మొదటి సంతకం ఆరు గ్యారంటీలపైనే పెడతానన్న రేవంత్ రెడ్డి, అమలులో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని నిలదీశారు

## ఎంపీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉండదు

మొదటిపేజీ తరువాయి

కూడా మిగలరు. మూడు నెలల్లో బీఆర్ఎస్ కనుమరుగవుతుంది. మెదక్‌లో వెయ్యి కోట్లు ఖర్చు చేసినా బీఆర్ఎస్ గెలవలేదు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 14 స్థానాలు గెలుస్తుంది. కేసీఆర్ కూతురు అవినీతి చేసి తీహార్ జైలులో ఉన్నారు. బిడ్డ చేసిన పనికి కేసీఆర్ క్షమాపణలు చెప్పాలి. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు జైలుకు వెళ్తారు. యాదాద్రి పవర్ ప్లాంట్ అవినీతి విషయంలో జగదీష్ రెడ్డి జైలుకు పోతారు. జగదీష్ రెడ్డి వేల కోట్ల రూపాయాలు దోచుకున్నారు. శంషాబాద్‌లో ఫామ్ హౌస్ కూడా కొన్నాడు. జగదీష్ రెడ్డి అవినీతిని బయటకు తీస్తాం. నల్లగొండ, భువనగిరి లోక్‌సభ స్థానాల్లో బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్లు కూడా రావు' అంటూ వ్యాఖ్యలు చేశారు.

# ట్యాంపరింగ్ లేకుండా ఉంటే బీజేపీకి 180కి మించి సీట్లు రావు

**ప్రజలు మార్పుకోరుకుంటున్నారు • పదేళ్లుగా సామాన్య ప్రజానీకం, మహిళల జీవితాల్లో ఎలాంటి మార్పు లేదు**

**• కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ**





**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

లోక్‌సభ ఎన్నికల వేళ ఈవీఎంల ట్యాంపరింగ్ అంశాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ప్రస్తావించారు. ఈవీఎంల ట్యాంపరింగ్ లేకుండా దేశంగా స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు జరిగితే బీజేపీకి 180కి మించి సీట్లు రావని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని షహరాన్‌పూర్‌లో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రియాంక మాట్లాడుతూ, ఏ ఆధారంతో 400కు పైగా సీట్లు గెలుస్తామని బీజేపీ చెబుతోందని ప్రశ్నించారు.వాళ్లేమైనా జ్యోతిష్యులా? ఏ ఆధారంతో 400కు పైగా సీట్లు గెలుస్తామని అంటున్నారు? వాళ్లు ఇంతకుముందు ఏదైనా చేసి ఉండాలి. లేదంటే 400 సీట్లు వస్తాయని ఎలా ఢంకా బజాయిస్తున్నారు? ఈరోజు దేశంలో ఈవీఎంల ట్యాంపరింగ్ లేకుండా ఎన్నికలు జరిగితే వాళ్లకు (బీజేపీ) 180కు మించి సీట్లు రావని నేను ధీమాగా చెప్పగలను. నిజానికి 180 కంటే తక్కువ సీట్లే వాళ్లకు వస్తాయి'' అని ప్రియాంక గాంధీ అన్నారు. ప్రజలు మార్పుకోరుకుంటున్నారని, ఈతరహా రాజకీయాలను ఆశించడం లేదని ప్రియాంక గాంధీ అన్నారు. పదేళ్లుగా సామాన్య ప్రజానీకం, మహిళల జీవితాల్లో ఎలాంటి అభివృద్ధి లేదని, ఉద్యోగాలు లేవని, ధరలు కిందకు దిగడం లేదని అన్నారు. ఇది పండుగల సీజన్ అయినప్పటికీ, బుధవారం రామనవమి చేసుకుంటున్నప్పటికీ ప్రజలకు దగ్గర ఏది కొనాలన్నా డబ్బులు లేవన్నారు. ''ఆయన (ప్రధాని) నిరుద్యోగం గురించి మాట్లాడరు. ద్రవ్యోల్బణం ఊసెత్తరు. ఆయన చుట్టూ ఉన్నవాళ్లు కూడా ఆయనకు ఈ విషయం చెప్పరు. ప్రజల నుంచి ఆయన దూరంగా జరిగారు'' అని ప్రియాంక వ్యాఖ్యానించారు. షహరాన్‌పూర్ ప్రజల నుంచి తమకు వస్తున్న అనూహ్య స్పందన దిగ్భ్రాంతిని కలిగిస్తోందని, ప్రజలకు అన్యాయం చేసిన బీజేపీకి ఉద్వాసన తప్పదని అన్నారు. షహరాన్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గానికి ఏప్రిల్ 19న ఎన్నిక జరుగనుండగా, కాంగ్రెస్ అభ్యర్థిగా ఇమ్రాన్ మసూద్ ఇక్కడ పోటీ చేస్తున్నారు. బీజేపీ సిట్టింగ్ ఎంపీ రాఘవ్ లఖన్‌పూర్ తిరిగి ఆ పార్టీ టిక్కెట్‌పై బరిలో ఉన్నారు.

## 12 రాష్ట్రాల్లో ఒక్క సీటు కూడా గెలవలేని స్థితిలో హస్తం పార్టీ

- **కూటమిలో ఉన్న వాళ్లూ పట్టించుకోవట్లే**
- **రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



కాంగ్రెస్ ముక్త్ భారత్ త్వరలో సాధ్యం కానుందని, ప్రజలు బీజేపీని ఆదరించేందుకు సిద్ధమయ్యారని, ఏ సర్వే చూసినా అన్నీ బీజేపీ వైపే అనుకూలంగా ఉన్నాయని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భద్రాద్రి సీతారాముల కల్యాణానికి లైవ్ టెలికాస్ట్ ఇవ్వకుండా రేవంత్ రెడ్డి సర్కార్ ప్రయత్నించిందని, ఎన్నికల కోడ్ సాకుతో ఆపాలని చూసిందని ఆయన విమర్శలు చేశారు. దీన్ని కూడా రాజకీయ కోణంగా చూశారన్నారు. కానీ చివరకు లైవ్ టెలికాస్ట్ కు ఈసీ అనుమతి ఇచ్చిందన్నారు. దీన్ని ప్రజలు, రామ భక్తుల విజయంగా లక్ష్మణ్ చెప్పుకొచ్చారు. ఇకపోతే దాదాపు 12 రాష్ట్రాల్లో కాంగ్రెస్ కు ఒక్క సీటు కూడా గెలవలేని పరిస్థితిలో ఉందని ఆయన పేర్కొన్నారు. కూటమిలో ఉన్న పార్టీలు సైతం కాంగ్రెస్ ను ఆదరించడం లేదని, గౌరవించడం లేదన్నారు. పంజాబ్, వెస్ట్ బెంగాల్, తమిళనాడులో కూడా ఎవరూ పట్టించుకోవడం లేదని వెల్లడించారు. కాంగ్రెస్ 40 సీట్లు కూడా గెలిచే పరిస్థితి లేదని మమతా బెనర్జీ ప్రకటించిందని, తెలంగాణలో నేల విడిచి సాము చేసినట్లు కాంగ్రెస్ తీరు ఉందని లక్ష్మణ్ విమర్శలు చేశారు. అలాంటిది ఇక్కడి నేతలు రాహుల్ గాంధీ ప్రధాని అంటూ కబుర్లు చెబుతున్నారని ఫైరయ్యారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక కాంగ్రెస్ నేతలు సతమతమవుతున్నారని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి కూడా అయోమయ పరిస్థితిలో పడ్డారని, ఆ పార్టీలో నేతల మధ్య సరిగ్గా పొసగడం లేదని, దీంతో రేవంత్ రెడ్డి అభద్రతా భావంలో పడ్డాడన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలతో బీఆర్ఎస్ పూర్తిగా కనుమరుగు కానుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నాయని, ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకున్నట్లు నటిస్తున్నారని లక్ష్మణ్ విమర్శలు చేశారు. కవితను జైలు నుంచి విడిపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కు మధ్య ఒప్పందం వల్లనే అరెస్ట్ చేయడం లేదని అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ గద్దెనెక్కిందని, ఇప్పుడు ఆమెకు బెయిల్ కోసం బీఆర్ఎస్ తో కనిపించని పొత్తు కొనసాగిస్తున్నారని ఆయన ఫైరయ్యారు. రేవంత్ రెడ్డి ఒకలా చెబుతుంటే.. అదే కాంగ్రెస్ మంత్రులు కవిత లిక్కర్ కేసులో పూర్తిగా కూరుకుపోయిందని, మరో రెండేళ్ల వరకు కూడా ఆమెకు బయటకు వచ్చే పరిస్థితి లేదని చెబుతున్నారన్నారు. కులాన్ని మతాన్ని వాడుకుని రాజకీయం చేసే అవకాశం బీజేపీకి లేదన్నారు. తమ నినాదం.. వికసిత భారత్ అయితే.. ఇతరులది విభజిత భారత్ అని ఘాటుగా స్పందించారు. 100 రోజుల్లో అమలు చేస్తానని చెప్పి హామీలు అమలుచేయకుండా కాంగ్రెస్ నేతలు కబుర్లు చెబుతున్నారని ఫైరయ్యారు. 400 స్థానాల్లో గెలుపొందడంలో తెలంగాణ పాత్ర కీలకంగా మారనుందని లక్ష్మణ్ ధీమా వ్యక్తంచేశారు.




## భువనగిరి గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే

- **నకిరేకల్‌లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం**
- **ఎమ్మెల్యే వేములని గెలిపించినట్టు చామలని గెలిపించండి**
- **కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి**
- **భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

**నకిరేకల్ ,విశాలభారతి:**

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా అఖండ విజయంతో ఎగురుద్దని భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మునుగోడు ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని శ్రీనివాస పంక్షన్ హాల్ నందు నిర్వహించారు, ముందుగా కనకదుర్గ ఆలయం నుండి పంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు భారీగా స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి గడ్డపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుస్తాడు ధీమా వ్యక్తం చేశారు.నేను గతంలో గెలిపించిన ఎమ్మెల్యే అమ్ముడు పోయిండు కానీ ఇప్పుడు నకిరేకల్ నియోజకవర్గంలో ముగ్గురం ఉన్నం నేను, ఎమ్మెల్యే వీరేశం, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని నకిరేకల్ నేను పుట్టిన గడ్డ, మునుగోడు నాకు రెండు కండ్లని అన్నారు. నేను ధర్మం వైపు, నాయ్యం వైపు ఉంటా బిఆర్ఎస్ పార్టీని, కెసిఆర్ ను గద్దె దింపెతవరకు కష్టపడ్డా చిరుమర్తి లింగయ్యతో పాటు 12 మంది ఎమ్మెల్యేలను కేసీఆర్ కోనుగోలు చేశారు. ఒక్కరు తప్ప అందరూ ఓడిపోయారు.బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. భువనగిరిలో నన్ను , కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని గెలిపించారు , ఇప్పుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపిద్ధామని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో ఉదయ సముద్రం పూర్తి చేస్తామని ప్రజల ఇబ్బందులు చూసి నా పదవికే రాజీనామ చేసిన వ్యకిని, నాకు పదవులు ముఖ్యం కాదన్నారు.ఈ నెల 21 నామినేషన్ కార్యక్రమం ఉంటుందని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.అనంతరం ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువకునిగా నన్ను ఆశీర్వదించండి స్థానిక ఎమ్మెల్యే వీరేశం తో కలిసి ఈ నియెజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు.మీ అందరి దీవేనెలతోటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నాం. నేను మీబిడ్డనీ శాలిగౌరారం బిడ్డను, యూత్ కాంగ్రెస్ నాయకుడి ఐన నాకు చిన్న వయసులోనే ఎంపీ టికెట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది నన్ను అశ్విర్వదించండి తప్పకుండా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్నీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాను.ఈరోజు ర్యాలీ చూసిన తర్వాత నాకు మరింత ధైర్యం కలిగింది, కచ్చితంగా నా గెలుపు ఖాయమని తెలిసిపోతుందని అన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, రాష్ట్ర నాయకులు దైద రవిందర్, కొండేటి మల్లయ్య, నల్గొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, టిపిసిసి మెనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, నకిరేకల్ యం.పి.పి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్,చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పెద్దసంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..









## సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనది

- **సీతారాముల ఆశీస్సులు రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలి**
- **రామనవమి వేడుకల్లో ఝూన్సీ రాజేందర్ రెడ్డి**

తొర్రురు, విశాలభారతి: మండలంలోని అమ్మాపురామ గ్రామంలో శ్రీ రామనవమి సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రత్యక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణ కేంద్రంలో కృష్ణ మందిరంలో నిర్వహిస్తున్న సీతారాములవారి కళ్యామహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనది, తర తరాలకు ఆదర్శనీయమైనదని అన్నారు. సీతారాముల ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని ఆ దివ్యమూర్తులను ప్రార్థిస్తూ వేడుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్యనాయకులు, గ్రామస్తులు, తదితరులు, ఉన్నారు.



# భక్త జన సందోహంలో శ్రీరాముల కళ్యాణ మహోత్సవం

- కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి,విశాలభారతి:** కూకట్ పల్లి నియోజకవర్గంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రముఖ ఆలయాలతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలపై రాములవారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్ బండి రమేష్ కు కూకట్ పల్లి రామాలయంలో, వసంత నగర్, కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ 2, బాలానగర్, బోయినపల్లి, హస్మత్ పేట్, బేగంపేట లలో జరిగిన శ్రీసీతారాముల కళ్యాణానికి ముఖ్య అతిథిగా హాజరై పూజల్లో పాల్గొన్నారు. వేద బ్రాహ్మణుల ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా భక్తులకు శ్రీరామనవమి ఉత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తులందరూ సుఖసంతోషాలతో పిల్లపాపలతో ఆనందంగా ఉండాలని కోరారు. సత్యం శ్రీరంగం, సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, సునీత మహేందర్ రెడ్డి తనయ మనిషారెడ్డి ,పుష్ప రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి, యాదగిరి, రాజేందర్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ పోటీ పరీక్షపై టీ-శాట్ స్పెషల్ లైవ్ ప్రొగ్రామ్స్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం జూలైలో నిర్వహించే డీఎస్సీ పోటీ పరీక్షపై టీశాట్ నెట్ వర్క్ ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాలు నిర్వహించనునందని సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో ఆయన వెల్లడించారు. తెలంగాణలోని పలు పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సుమారు 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే డీఎస్సీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు అవగాహన కల్పించేందుకు స్పెషల్ లైవ్ ప్రొగ్రామ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 18వ తేదీ గురువారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు గంట పాటు తొమ్మిది రోజులు నిపుణ ఛానల్ లో వివిధ సబ్జెక్టులపై ప్రత్యేక ప్రత్యక్ష ప్రసారం ద్వారా క్లాసులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మ్యాథ్స్, సైన్స్, బయాలజీ, కెమిస్ట్రీ, ఇంగ్లీష్ తదితర సబ్జెక్టులపై ప్రసారమయ్యే లైవ్ ప్రొగ్రామ్స్ మరుసటి రోజు విద్య ఛానల్ లో సాయంత్రం ఆరు గంటలకు పున:ప్రసారమవుతాయని సీఈవో వేణు గోపాల్ రెడ్డి తెలిపారు. డీఎస్సీ పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులు తమ తమ సందేహాలను ఫోన్ కాల్ ద్వార చర్చలో పాల్గొని అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చని ఆయన సూచించారు. డీఎస్సీ పరీక్ష పూర్తయ్యే వరకు పాఠ్యాంశ ప్రసారాలు కొనసాగుతాయని ఆయన క్లారిటీ ఇచ్చారు.

## తృణమూల్ కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** లోక్‌సభ ఎన్నికల తొలి విడత పోలింగ్ మరో రెండ్రోజుల్లో ఉందనగా ఎన్నికల మేనిఫెస్టో ను తృణమూల్ కాంగ్రెస్ పార్టీ బుధవారంనాడు విడుదల చేసింది. తొలి దశలో కూచ్‌బెహర్, అలిపుర్‌దౌర్, జలపాయ్‌గురిలో పోలింగ్ జరుగనుంది. టీఎంసీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో 10 ప్రధాన హామీలను ప్రకటించింది.పశ్చిమబెంగాల్‌లో పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్ఆర్‌సీ), ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) పశ్చిమబెంగాల్‌లో అమలు చేసేది లేదని మేనిఫెస్టోలో టీఎంసీ స్పష్టంచేసింది. 'ఇండియా' కూటమిలో భాగంగా కేంద్రంలో టీఎంసీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తామని తెలిపింది. ఉద్యోగాలకు భరోసా, యూనివర్శల్ హౌసింగ్, ఉచిత ఎల్‌పీజీ సిలెండర్లు వంటి హామీలను టీఎంసీ మేనిఫెస్టో ఇచ్చింది. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తామని భరోసా ఇచ్చింది. ఎస్‌సీ, ఎస్‌టీ, ఓబీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇస్తామని తెలిపింది. రాష్ట్రంలో పొత్తులు లేనప్పటికీ కేంద్రంలో కాంగ్రెస్ సారథ్యంలోని 'ఇండియా' కూటమికి తాము మద్దతిస్తున్నట్టు టీఎంసీ నేతలు ఈ సందర్భంగా ప్రకటించారు.



# మైలారంలో ఘనంగా రాములోరి కళ్యాణం

### బంగారు ఆభరణాలు సమర్పించిన ఎస్ఆర్ఆర్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**మైలారం, విశాలభారతి:**

శ్రీ రామ నవమి సందర్భంగా గ్రామంలోని రామాలయం గుడిలో శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవానికి భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పరుపాటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని రాములవారికి బంగారు ఆభరణాలు సమర్పించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి వెయ్యి మంది భక్తులకు ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో బొమ్మినేని రంగారెడ్డి, జడ్పిటిసి రంగు కుమారస్వామి, మాజీ సర్పంచులు ల్యాతాకుల సుమతి యాదవ రెడ్డి, సంధి బుచ్చిరెడ్డి, పైడిపల్లి భీమారెడ్డి, డాక్టర్ యాదగిరి, సామాజిక కార్యకర్త కిరణ్ కుమార్ రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.









# కమనీయం.. సీతారాముల కల్యాణం

- పటాన్ చెరు నియోజకవర్గంలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు
- భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు
- ఆలయాల్లో మార్మోగిన రామనామస్మరణ

**పటాన్ చెరు,విశాలభారతి:**
శ్రీరామనవమి వేడుకలు పటన్ చెరు నియోజకవర్గంలో బుధవారం వైభవంగా జరిగాయి. నియోజకవర్గంలో వాడవాడల సీతారాముల కళ్యాణంతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. అన్ని ప్రాంతాల్లో సీతారాముల కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు వధూవరులైన శ్రీ సీతారాములకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. సీతారాముల



కళ్యాణం తిలకించేందుకు ఆలయాల్లో భక్తులు పోటెత్తారు. నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల్లో జరిగిన కళ్యాణ మహోత్సవంలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు. రామచంద్రారెడ్డి నగర్ శివాలయంలో శ్రీ సీతారామ కళ్యాణం మహోత్సవంతో భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీ రామాలయం, కన్యకా పరమేశ్వరి ఆలయం, మ్యాక్ సొసైటీ, అన్నామయ్య ఎంక్లేవ్, ఎంఐజి, వివిధ కాలనీలలో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలు, దేవాలయాల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవాల్లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా రామచంద్రాపురం పరిధిలోని జ్యోతి నగర్ కాలనీలోని శ్రీ కోదండరామ స్వామి వారి దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ హాజరై సీతారాముల వారిని దర్శించుకున్నారు. రామచంద్ర పురం పట్టణంలోని సాయి నగర్ కాలని పంచముఖ ఆంజనేయ దేవాలయంలో ఘనంగా నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో బీజేపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలో కార్పొరేటర్ పుష్ప నగేష్ అధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్ప దంపతులు సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.





# వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

**విశాలభారతి:**
మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలను బుధవారం భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రీరామనవ వేడుకలను పురస్కరించుకొని రామాలయాల్లో వేదమంత్రోచ్చరణల మధ్య కన్నుల పండువగా రాములోరి కళ్యాణం జరిపారు. ఒకరోజు ముందుగానే ఆలయాలలో విద్యుత్ క కాంతులతో ముస్తాబైన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఏర్పాటలో భాగంగా సీతా సమీతుడైన శ్రీ రామచంద్రుని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో భాజభజతంత్రిలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కళ్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రాంతాలైన నూతనకల్, లింగంపల్లి, మాచనపల్లి, యడవల్లి, తదితర ప్రాంతాల్లో రాములోరి కళ్యాణం ఎంతో వైభవంగా జరిపారు.

**కమనీయం శ్రీ సీతారాముల కళ్యాణం**
**పట్టు వస్త్రాల సమర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి**
శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కమనీయంగా జరిగింది. మిర్యాల గ్రామంలో కళ్యాణ మహోత్సవాన్ని కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామచంద్ర స్వామి ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి మేళతారాలతో వేద పండితులు వేదమంత్రోచ్చారణల మధ్య సీతమ్మవారికి శ్రీరాములవారితో మంగళసూత్ర ధారణ తంతుని పూర్తి చేయించారు. ఆలయ ప్రాంగణం మొత్తం రామనామ స్మరణతో మార్మోగిపోయింది. తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి దంపతులు కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# తూకం తక్కువ.. పైకం ఎక్కువ...!

- అంతా కల్తీనే
- తాగే నీళ్ల నుండి తినే తిండి దాకా కల్తీని
- కల్తీలతో ప్రజల ప్రాణాలతో చెలగాటం
- కల్తీ ఫుడ్ పై నియంత్రణ ఏది.?

**నల్లగొండ బ్యూరో,విశాలభారతి:**
కరోనా మహమ్మారి నుంచి కోలుకుంటున్న ప్రజలకు వర్షభావ పరిస్థితులు అనుకూలించక సాగు, తాగు నీటి ప్రాజెక్టులు అడుగట్టిన సందర్భంతో ఓ దెబ్బ పడింది. ప్రజలు వారికీ ఉన్న దీర్ఘ కాలిక రోగాల అదుపుకు తీసుకునే తినుబండారాల కోసం హోటల్ కి వెళితే వాళ్ళు తూకం తక్కువ పైకం ఎక్కువ కావడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకి దెబ్బ మీద దెబ్బ పడుతుంది.హోటల్స్ నిర్వాహకులు కొందరు శుభ్రత, రుచి పచి లేని అల్పాహారం కల్తీ సరుకులతో చేసి ప్రజల నెత్తిన కుచ్చు టోపీ పెడుతున్నారు.తూకం తక్కవ.. పైకం ఎక్కువ.. అంతా కల్తీనే.. కడుపు కోతనే ...!అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నల్లగొండ జిల్లా పరిధిలోని హోటల్స్, దాబా, చిరుతిండి బండ్లు, రెస్టారెంట్లు డబ్బు దూరాశ మాయలో పడి నాసిరకం సరుకులు తెచ్చి రుచి కోసం టేస్ట్ సాల్ట్, ఇతర రసాయనాలు, మిగిలిన ఫుడ్ ఐటమ్స్ ఫ్రిజ్ లో నిలువ చేసి వాడుతున్నారు అని ఇటీవల ప్రజా ఆరోగ్య శాఖ తనిఖీల్లో విస్తూ పోయే నిజాలు బయటపడింది విధితమే..! ఉదాహరణంగా తీసుకుంటే ఒక కేజీ ఇడ్లి పిండి తో ఒక మోస్తారు సైజు లో 12నుంచి 16ఇడ్లిలు వండుకోవచ్చు. అయితే కక్కృతికి అలవాటు పడిన హోటల్స్



వాళ్ళు నిర్ణీతసైజు లేకుండా సరైన వలయ ఆకారం లేకుండా 20,25, వరకు ఇడ్లి వండుతున్నారు. ఇది ఇలావుంటే మరి దోశల విషయానికి వస్తే మరి దోపిడీ, పూరి, వడ, బోండా లు కూడ ఆ వరుసలోనే ఉంటాయి అని భోజన ప్రియులు ఆరోపిస్తున్నారు.వైద్యులు మైదా పిండి తో వండిన ఏ అల్పాహారం నైనా తీసుకోవద్దని ఆరోగ్యానికి హానికరం అని చికిత్స కోసం వెళ్లిన ప్రతి అనారోగ్యులకు ఇచ్చే మొదటి హెచ్చరిక కావడం గమనార్హం. దాదాపు చాలా మంది అల్పాహారం అమ్ముకునే వ్యాపారులు నాసిరకం సరుకులనే వినియోగిస్తున్నారని విశ్వసనీయ సమాచారం.ప్రధానంగా అల్లం పేస్ట్, మసాలాలు, కారం,టి, కాఫి పొడులు, నూనెలు, పప్పులు, ప్యాకింగ్ కవర్లు,పాల్థిన్ ప్లేట్లు,తాగు నీరు కల్తీ వినియోగం వల్ల ప్రజలు ఈ దిక్కుమాలిన తిండి తిని దవాఖానలా మెట్లు ఎక్కాల్సిన దారుణమైన పరిస్థితి.

**కల్తీలపై కేంద్రం హెచ్చరించినా..**
ఈమధ్య హేల్త్ డ్రింక్స్ జాబితానుంచి బోర్నా విటా తో సహా ఇతర హేల్త్ డ్రింక్స్ ను తీసివేయాలని ఈ కామర్స్ కంపెనీ లకి కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఆరోగ్యాకరమైన ప్రయోజనాలు లేక పొగ బోర్నా విటా లో మోతదుకు మించి షుగర్ లేవల్స్ ఉన్నాయని దీనితో పాటు "కోక సాలిడ్స్ "హానికరం అయినా రంగులు కూడ ఉన్నాయని దీనివల్ల పిల్లలు క్యాన్సర్ బారిన పాడే ప్రమాదం ఉందని ఒక యూట్యూబర్ తన వీడియో లో వివరించారు.
ఏదైనా పానీయం లేదా పదార్థం హేల్తిగా ప్రచారం చేసుకోవడం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీఅఫ్ ఇండియా రూల్స్కు విరుద్ధం.
అలాగే డైయిరి అదారిత పదార్థాలు, లేదా మాల్ట్ అదారిత పానీయాలను హేల్త్ డ్రిక్స్ గా లేబిలింగ్ చేయరాదని ఆ సంస్థ ఇటీవల ఆదేశాలు జారిచేసింది.

**కల్తీలపై నియంత్రణ అవసరం....**
ఈ కల్తీ రోజు రోజు కరాళ నృత్యం చేస్తున్న సంబంధిత అధికారులు పేడ చెవినా పెట్టడంలో ఎదో గూడూపుతానీ ఉండే ఉంటుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కల్తీ సరుకుల వాడకం వల్ల గురుకులాల విద్యార్థులు, ఇతర వసతి గృహల విద్యార్థులు అస్వస్థ కు గురౌతున్న పాలకులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చేయడం సహించారానిదని ప్రజలు కన్నెర్ర చేస్తున్నారు. ప్రజలు కల్తీ ఆహార పదార్థాలను తినడం ఓ వైపు మరో వైపు యువత డ్రగ్స్, గంజాయి వాడకం తో ఎన్నో కుటుంబాలు కాటికి కాలు చూపుతున్నాయని ఆందోళన చెందాల్సిన సమయం కూరగాయలు, పండ్లు, మాంసం, చికెన్ వంటివి కూడ కల్తీకి కాదేది కనార్హం అన్నట్లు మార్కెట్లో చెక్కర్లు కొడుతున్నాయని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఎప్పటికప్పుడు హోటల్లు, రెస్టారెంట్లు, దాబాలలో నిత్యం పర్యవేక్షణ చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్




# బీజేపీలో చేరిన అరిగెల బ్రదర్స్

**విశాలభారతి,హైదరాబాద్:**

ఆసిఫాబాద్ మండలానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపీపీ మల్లికార్జున్‌తో సహా పలువురు నాయకులు మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. కొంతకాలంగా బీఆర్ఎస్‌లోని ఎమ్మెల్సీ దండేవిఠల్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి వర్గీయులతో వీరికి పొస గడం లేదు. అలాగే టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోనేరు కోనప్ప రాజీనామా తరువాత ఆ పదవి నాగేశ్వర రావు ఆశించినప్పటికీ జిల్లా నాయకులు ఆయనకు ఇవ్వకూడదని అధిష్టానం వద్ద చెప్పడంతో కినుక వహించి బీజేపీ లో చేరినట్లు తెలుస్తోంది. ఇదే విషయం అడగక ఎన్నో సంవత్సరాలనుంచి పార్టీ అభివృద్ధికోసం కృషి చేశానని తనకు సరైన గుర్తింపు లేకపోవడం బాధ కలిగించింద న్నారు. అరిగెల బ్రదర్స్ బీజేపీలో చేరడంతో ఆయనతో పాటు మండలంలోని వివిధగ్రామాల సర్పంచ్‌లు, నాయకులు ఆ పార్టీలో చేరారు. దీంతో మండలంలో బీఆర్ఎస్‌కు కొంతమంది మాత్రమే నాయకులు మిగిలారు. బీజేపీలో చేరినవారిలో అప్పల్లి మాజీసర్పంచ్ బాబురావు, సింగరావు పేట మాజీ సర్పంచ్ మహేష్, నాయకులు గడ్డల సురేష్, వాంకిడి నాయకులు ఉన్నారు

# కేసీఆర్ అధికారం కోల్పోడానికి కారణం ఏంటి?

**మాక్ ఇంటర్వ్యూలో సివిల్స్ టాపర్ అనన్యా రెడ్డికి ప్రశ్న ● కేసీఆర్ ఓటమిపై అనన్యా రెడ్డి కీలక వ్యాఖ్యలు**

**విశాలభారతి,హైదరాబాద్:**

మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన అనన్యారెడ్డి 2023 సివిల్స్ 3వ ర్యాంకర్గా నిలిచి తొలి ప్రయత్నంలోనే ఐఏఎస్ సాధించారు. మాక్ ఇంటర్వ్యూలో సివిల్స్ టాప్ ర్యాంకర్లలో ఒకరైన అనన్యారెడ్డి చేసిక కీలక వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు గల కారణాలతో పాటు రాష్ట్రం ఏర్పడ్డాక జరిగిన మార్పులపై కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఏర్పడటానికి ముఖ్య కారణాలు ఏంటన్న ప్రశ్నకు.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం, తమ సంస్కృతి, సాంప్రదాయాలపై, ఆర్థిక అవసరాలపై వివక్ష చూపడం ఓ కారణమని అభిప్రాయపడ్డారు. విద్యార్థులతో కలిసి రాజకీయ పార్టీలు ఉద్యమాన్ని ముందుకు నడిపాయి. నీళ్లు, నిధులు, నియామకాలు కోసం రాష్ట్ర ఉద్యమం కొనసాగిందని అనన్యా రెడ్డి బదులిచ్చారు.



తెలంగాణ రాష్ట్ర సాధన అనేది మాజీ సీఎం కె.చంద్రశేఖరరావు వ్యక్తిగత అజెండానా, కేవలం 10 ఏళ్లలోనే రాష్ట్ర ప్రజలు ఆయనను ఎందుకు వద్దనుకున్నారు అని ప్రశ్న ఎదురైంది. రాజకీయ కారణం ఉన్నప్పటికీ, ప్రజా ప్రయోజనాల కోసం రాష్ట్ర సాధన అనేది కేసీఆర్ భావించారని చెప్పారు. దాదాపు 20 ఏళ్లు ముందుండి ఆయన ఉద్యమాన్ని నడిపించి రాష్ట్రాన్ని సాధించడంలో కేసీఆర్ సక్సెస్ అయ్యారు. ప్రజల ప్రయోజనాల కోసం రాష్ట్ర సాధనే ముఖ్యమని భావించి కేసీఆర్ ఉద్యమం కొనసాగించారని ఆమె అభిప్రాయపడ్డారు. తెలంగాణ కొత్త రాష్ట్రం అయినపప్పటికీ కేసీఆర్ పాలనతో అభివృద్ధిలో ఎంతో ప్రగతి సాధించింది. దేశ తలసరి ఆదాయం కంటే తెలంగాణ తలసరి ఆదాయం ఎక్కువ అయిందన్నారు. 2014తో పోల్చితే తెలంగాణ తలసరి ఆదాయం రెట్టింపు అయింది. ఐటీ రంగంలో మరింత అభివృద్ధి సాధించిందని చెప్పుకొచ్చారు.

### అధికారం ఎందుకు కోల్పోయారు?

బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చింది, కానీ.. వ్యవసాయరంగం, ఇండస్ట్రీ, యువతకు ఉద్యోగాల కల్పనలో మరింత చేయాల్సి ఉందన్నారు. సాధారణంగా వరుసగా రెండు పర్యాయాలు అధికారంలో ఉంటే ప్రజల్లో కొంత వ్యతిరేకత రావడం సహజమేనన్నారు అనన్యా రెడ్డి. ఇలాంటి కారణాలతో కేసీఆర్ అధికారం కోల్పోయారని ఆమె అభిప్రాయపడ్డారు. కానీ కొత్త రాష్ట్రం అయినప్పటికీ తెలంగాణ పలు రంగాల్లో దేశంలో అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్న ఆమె, 2 పర్యాయాలు అధికారంలో ఉండటంతో తలెత్తే ప్రభుత్వ వ్యతిరేకత వల్లే అధికారానికి దూరమయ్యారని అనన్యా రెడ్డి బదులిచ్చారు. ఆమె ఆలోచించి, చాలా తెలివిగా సమాధానాలు చెబుతున్నారని ఇంటర్వ్యూ చేసిన వ్యక్తి సైతం మెచ్చుకున్నారు.



# నా కొడుకును చంపుతారట

- దుబాయ్ కేంద్రంగా వీడియో విడుదల చేసిన షకీల్
- అవసరం అయితే సీబీఐ ఎంక్వైరీ వేయండి
- నా కొడుకును జైల్లో పెట్టాలని రేవంత్ కుట్ర
- రాజకీయ శత్రుత్వంలోకి పిల్లలను లాగకండి
- బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమీర్ చాలా కాలం తర్వాత ఓ వీడియోను విడుదల చేశారు. తన కుమారుడు ఓ కారు ప్రమాదంలో ఇరుక్కోవడంతో అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన షకీల్ ఇప్పుడు ఓ వీడియో ద్వారా తన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వీడియోను ఆయన దుబాయ్ నుంచే చేసినట్లుగా తెలిసింది. తన కొడుకును జైల్లో పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారని షకీల్ అన్నారు. పోలీసులు కూడా నా కొడుకును చంపేస్తామని అంటున్నారని ఆరోపించారు. కేవలం రాజకీయ కుట్రతోనే కారు ప్రమాదం కేసులో తన కొడుకును ఇరికించారని షకీల్ ఆవేదన చెందారు. పంజాగుట్ట కారు ప్రమాదం వ్యవహారంలో 21 కేసులు ఎలా పెడతారని ప్రశ్నించారు. రాజకీయంగా విభేదాలుంటే మనం మనం చూసుకుందామని.. ఇందులోకి పిల్లలను లాగవద్దని సూచించారు. రాజకీయ శత్రుత్వంలోకి పిల్లలను జోక్యం చేయొద్దని సూచించారు. తన కుమారుడు నిజంగా తప్పు చేసి ఉంటే.. అందుకు తగ్గ శిక్షలు ఉన్నాయని.. ఒకవేళ ఉరి వేసినా తనకు అభ్యంతరం లేదని అన్నారు. అన్ని టీవీలు, పత్రికల్లో తన కుమారుడిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. తన కుమారుడికి ఏదైనా జరిగితే పోలీసులదే బాధ్యత అని.. తనకు పోలీసులపై అసలు నమ్మకం లేదని షకీల్ అన్నారు. ఈ కేసును సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని మాజీ ఎమ్మెల్యే కోరారు. తాను ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్నానని.. దుబాయ్‌లో ఉండి చికిత్స తీసుకుంటున్నానని చెప్పారు. తన 21 ఏళ్ల కుమారుడిని ఘటన జరిగిన తర్వాత అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. రోజాలో ఉన్న పిల్లాడ్ని 20 గంటల పాటు ఇన్వెస్టిగేషన్ చేశారని.. శారీరకంగా, మానసికంగా వేధించారని అన్నారు. అక్రమ కేసులు బనాయించి.. ఎన్ కౌంటర్ జరిపిస్తామని బెదిరిస్తున్నారని షకీల్ ఆరోపించారు. డీసీపీ వెస్ట్ జోన్, జూబ్లీహిల్స్ పోలీసులు, పంజాగుట్ట సీఐ తదితర పోలీసులు బాధ్యత వహించాలని అన్నారు. షకీల్ కుమారుడు రహీల్‌కు నాంపల్లి కోర్టులో ఊరట లభించిన విషయం తెలిసిందే. రహీల్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ.20 వేలు, ఇద్దరి ష్యూరిటీలను సమర్పించాలని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలను పాటించాలని అతనికి సూచించింది.



# కేరళ లోక్‌సభ ప్రచారానికి రేవంత్ రెడ్డి

**అభ్యర్థులకు మద్దతుగా రెండు రోజులు ప్రచారం**

**విశాలభారతి, తెలంగాణ:**

కేరళలో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. రెండు రోజుల పాటు కేరళలో రేవంత్ రెడ్డి ప్రచారం చేయనున్నారు. అక్కడ కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో పాల్గొననున్నారు. దేశంలో మొత్తం ఏడు దశలలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతుండగా.. అవసరాన్ని బట్టి వివిధ ప్రాంతాల్లో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ముఖ్య నాయకులు ప్రచారంలో పాల్గొనేలా కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలు రూపొందిస్తుంది. కేరళలో మొత్తం 20 లోక్‌సభ స్థానాలకు రెండో దశలో భాగంగా ఏప్రిల్ 26వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా కేరళలోని వయనాడు నుంచి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. కేరళలో పోలింగ్ తేదీ సమీపిస్తున్న తరుణంలో ఇతర రాష్ట్రాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్యనేతలు కూడా అక్కడ పర్యటించి.. పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ క్రమంలోనే టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కూడా రెండు రోజుల పాటు కేరళలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహిస్తారు. ఇందుకోసం రేవంత్ రెడ్డి బుధవారం కేరళ బయలుదేరి వెళ్లారు. రాహుల్ గాంధీ పోటీ చేస్తున్న వయనాడులో రేవంత్ రెడ్డి ఈరోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. రాహుల్ గాంధీకి మద్దతుగా ప్రజల నుంచి ఓట్లు కోరనున్నారు. గురువారం కూడా కేరళలో ఒకరిద్దరు కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. గురువారం రాత్రి రేవంత్ రెడ్డి తిరిగి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.



# టెక్నోస్మానియా సన్నాహక కార్యక్రమంగా 3కె రన్

**అబ్బుర పరిచిన బైక్ స్టంట్స్, నృత్యాలతో అలరించిన ఫ్లాష్ మాబ్**

**సికింద్రాబాద్, విశాలభారతి:**

ఉస్మానియా యూనివర్సిటీ లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీలో ఏప్రిల్ 18, 19, 20 వ తేదీల్లో మూడు రోజుల పాటు జరిగే జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ టెక్నోస్మానియ 2024 సందర్భంగా బుధవారం ఓయూ ఎన్సీసి గేట్ నుండి టెక్నాలజీ కాలేజ్ వరకు "ప్రతి నీటి చుక్కను పొదుపు గా వినియోగించుకుందాం " ... ప్రొటెక్ట్ ఎర్త్స్ ప్రిషియస్ వాటర్ అనే నినాదం తో 3K రన్ ను నిర్వహించారు. రన్నింగ్ లో గెలుపొందిన విజేతలకు నగదు బహుతులతో పాటు సర్టిఫికేట్లు ను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. చింత సాయిలు మరియు కన్వీనర్ ప్రొ. ఎస్.శ్రీను నాయక్ అందజేశారు.విద్యార్థులు ప్రస్తుతం కొన్ని రాష్ట్రల్లో హైదరాబాద్ కూడా కొన్ని ప్రాంతాల్లో నీటి ని ఎద్దడి ఎలా ఉందో వివరించారు. నీటి వృధా చేయకుండా అవసరానికి అవసరం అయిన మేరకే వినియోగించుకోవాలన్నారు.

### అబ్బుర పరిచేలా బైక్ స్టంట్స్

టెక్నాలజీ కళాశాల ఆవరణలో ప్రొపెషనల్ బైక్ స్టంట్స్ స్టంటర్స్ తో బైక్ స్టంట్స్ నిర్వహించారు. ఈ బైక్ స్టంట్స్ పూర్తిగా స్థాయి ఆద్యంతం అలరించి, స్టంట్స్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఓయూ రేణుక ఎల్లమ్మ టెంపుల్ వద్ద "ఫ్లాష్ మాబ్ "నిర్వహించారు.

ఫ్లాష్ మాబ్ లో విద్యార్థిని విద్యార్థుల నృత్యాలు ప్రేక్షకులను బాటసారులను విశేష స్పందన లభించింది.ఇక రంగోలి,పెయింటింగ్ మరియు మెహందీ పోటీలు నిర్వహించారు. వీటిలో విద్యార్థినిలు పోటా పోటీగా పాల్గొని తమ సృజనాత్మక ఆలోచనలు ప్రాణం పోశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీనియర్ ప్రొ. చింత సాయిలు, కన్వీనర్ ప్రొ. ఎస్.శ్రీను నాయక్,వైస్ ప్రిన్సిపాల్ ప్రొ. వి.రమేష్ కుమార్,ప్రొ. వి.వి.బసవరావు,ప్రొ. బి. రాజం ,ఫ్యాకల్టీ కో ఆర్డినేటర్స్ డా. ఏ. పరశురాములు, డా. బి. పరమేశ్వర్లు, డా. సాదం ఐలయ్య, డా. వి. భాస్కర్, డా. కె. శ్రీనివాసులు, డా.టి.వెంకటేశ్వర్లు, డా.సునిత పల్లేటి , డా.బి.నారాయణ, డా.ధీరజ్, డా .అర్జున్, డా.టి.అజిత్, డా.అభిలాష్, డా.ఎ.విజయ్ కాంత్, డా.రవీందర్, గోపి,స్టూడెంట్ కో ఆర్డినేటర్లు శ్యామ్ సుందర్, మాధవి, ఆకాష్, పి.అఖిల,ముకేష్, జె. సాహిత్య,ఎం.సూరి దుర్గ, ఎం. అరవింద్, కళాశాల అధ్యాపకులు ,విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.





# నల్గొండలో ఘోర రోడ్డు ప్రమాదం

- సినీ నటుడు రఘుబాబు కారు ఢీకొని వ్యక్తి మృతి
- మృతుడు బీఆర్ఎస్ టౌన్ ప్రధాన కార్యదర్శిగా గుర్తింపు

**విశాలభారతి,నల్గొండ:**

నల్గొండ బైపాస్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సినీ నటుడు రఘుబాబు కారు బైక్ ను ఢీ కొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు నల్గొండ నల్లగొండ పట్టణ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సందినేని జనార్దన్‌రావుగా పోలీసులు గుర్తించారు. నటుడు రఘుబాబు కారు బైకును దాదాపు 50 మీటర్ల దూరం లాక్కెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ప్రమాదంపై కేసు నమోదు చేసిన నల్గొండ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు హైదరాబాద్‌లోని శ్రీనగర్ కాలనీకి చెందిన సందినేని జనార్దన్ రావు (51) బీఆర్ఎస్ టౌన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. ఆయన కొంతమందితో కలిసి పట్టణ పరిధిలోని రిక్షా పుల్లర్స్ కాలనీ వద్ద దత్త సాయి వెంచర్ ఏర్పాటు చేశారు. ప్రతిరోజు మధ్యాహ్నం సమయంలో వెంచర్ వద్దకు వెళ్లి వస్తుండేవాడు. ఈ క్రమంలోనే బుధవారం మధ్యాహ్నం సమయంలో వెంచర్ వద్దకు వెళ్లి సాయంత్రం తిరిగి వస్తుండగా హైదరాబాదు నుండి మిర్యాలగూడ వైపు వెళ్తున్న KA03MP6914 నెంబర్ గల BMW కారు జనార్దన్ రావు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో జనార్దన్ రావుకు తీవ్ర గాయాలు స్పాట్‌లోనే మృతి చెందాడు. మృతుని భార్య నాగమణి కంప్లైంట్ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జనార్దన్ రావు స్వస్థలం నకిరేకల్ మండలంలోని మంగళపల్లి గ్రామంగా తెలిసింది. జనార్దన్ రావుకు భార్య నాగమణి, కుమార్తె, తనయుడు ఉన్నారు.



గుర్రంగూడ గడ్డం ఎన్‌క్లేవ్ లో రవి ,రాకేష్ రెడ్డి నిర్వహించిన శ్రీరాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి,ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శంకర్ , సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జెల్ల రమేష్ గౌడ్,రాకేష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గుర్రం విజ్ఞానరెడ్డి తదితరులు పాల్గొనారు.



## కనుల పండువగా సీతారాముల కల్యాణోత్సవం

- రెండవ భద్రాద్రిగా ప్రఖ్యాతి గాంచిన తమ్మరకు పోటెత్తిన భక్తజనం

**కోదాడ, విశాలభారతి:** రెండవ భద్రాద్రిగా ప్రఖ్యాతి గాంచిన తమ్మరలో శ్రీరామనవమి సందర్భంగా బుధవారం సీతారాముల కళ్యాణోత్సవం కనుల పండువగ నిర్వహించారు. ఎదుర్కోలు ఉత్సవాన్ని వైభవంగా జరిపి ఆలయ ప్రాంగణంలో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన కల్యాణ మండపంలో ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ అర్చకులు వేద పండితులు స్వామివార్ల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం కత్రం వంశీయులు స్వామివార్లకు తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సమర్పించారు. కోదాడ పట్టణ ప్రముఖులు స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు బత్తినేని వేణుగోపాలరావు ప్రముఖులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.



## స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో చెరకు రసం పంపిణీ

**కోదాడ, విశాలభారతి:** పట్టణంలోని స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హైటెక్ చలివేంద్రం వద్ద బుధవారం శ్రీరామనవమి సందర్భంగా మండుటెండలో పాదచారులకు దాతల సహకారంతో చల్లటి చెరుకు రసంను ట్రస్ట్ గౌరవ సలహాదారులు పైడిమర్రి సత్తిబాబు, అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు, దాతలు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీతారామచంద్ర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని తాము చేపట్టే సామాజిక సేవకు దాతలు ముందుకు వచ్చి చేయూతనందించడం అభినందనీయం అన్నారు. 200 లీటర్ల చెరుకు రసంను వెయ్యి మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరకు రసం దాత వెంకటేశ్వర నేచురల్స్ బెండ్రా వెంకటేశ్వర్లు, ట్రస్ట్ కోశాధికారి ఇరుకుల్లా చెన్నకేశవరావు, సాంబశివరావు, పైడిమర్రి రామారావు, వెంపాటి పద్మ, మధు, హైమావతి, నాగేశ్వరరావు, నరేందర్, గుడుగుంట్ల సాయి, వంగవీటి రంగారావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**గరిడేపల్లి, విశాలభారతి:** శ్రీరామ నవమి వేడుకలను బుధవారం భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. గరిడేపల్లి మండలం పరెడ్డిగూడెం గ్రామంలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని రామాలయాల్లో వేద మంత్రోచ్చరణల మధ్య
కన్నుల పండువగా రాములోరి కల్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆలయాలను విద్యుత్కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకి తీసుకొచ్చారు. మధ్యాహ్నం 12గంటలకు శ్రీరాముడు త్రేతా యుగంలో చైత్ర శుద్ధ నవమి రోజున పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నం అభిజిత్ ముహూర్తంలో 12 గంటలకు జన్మించినట్లు పురాణాల్లో ఉంది అదే ముహూర్తంలో పట్టాభిషేకుడు అవడం విశేషం అలాగే రాముడు అవతరించిన రోజునే వివాహం జరిపించాలని పురాణ గాథలు చెబుతున్నాయి. కార్యక్రమంలో వీరం రెడ్డి శంబిరెడ్డి, బారెడ్డి సైదిరెడ్డి, కందుల రామకృష్ణారెడ్డి, కందుల కోటిరెడ్డి, కందుల వెంకటరెడ్డి, తదితరులు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## కాషాయ జెండా ఎగరేయడమే బీజేవైఎమ్ లక్ష్యం




**గరిడేపల్లి, విశాలభారతి:** నల్గొండ గడ్డపై కాషాయ జెండా ఎగరేయడమే లక్ష్యంగా బీజేవైఎమ్ నాయకులు పనిచేయాలని రాష్ట్ర నాయకులు ఎడవెల్లి స్టాలిన్ అన్నారు. సోమవారం గరిడేపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతూ దేశ ఖ్యాతిని ఏళ్ళలు దాటించిన నాయకుడు ఎవరైన ఉన్నారంటే అది నరేంద్ర మోడీ మాత్రమే అన్నారు.దేశ ప్రజలు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి బ్రహ్మరథం పడుతుంటే కాలం చెల్లిన కాంగ్రెస్ నాయకులు మాత్రం పూటకో మాటతో దేశ ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి చిల్లర రాజకీయాలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ 420 హామీలను నమ్మి ప్రజలు మోస పోయారన్నారు. రానున్న పార్లమెంట్ ఎలక్షన్లో బుద్ధి చెప్పడానికి దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.దేశంలో డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటును ఏ శక్తులు అపలేరన్నారు. రాష్ట్రంలో ఎక్కువ పార్లమెంట్ సీట్లు గెలుపే లక్ష్యంగా బీజేవైఎమ్ నాయకులు కంకణ బద్ధులై పని చేయాలన్నారు.

## స్పారోజ్ యూత్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి



**కోదాడ, విశాలభారతి:** పట్టణంలోని 12వ వార్డు శ్రీనివాస నగర్ లో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం కనుల పండువగ నిర్వహించారు. సుందరంగా తీర్చిదిద్దిన వేదికపై ఉత్సవ మూర్తుల విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి వేద పండితులు స్వామి వార్ల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కమిటీ సభ్యులు స్వామి వారి కల్యాణాన్ని చూసేందుకు తరలివచ్చిన భక్తులకు ప్రసాదాలను, పానకాన్ని పంపిణీ చేశారు. అనంతరం భక్తుల కొరకు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుండుపనేని నాగేశ్వరరావు, వంగవీటి రామారావు, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, అంబడీ కర్ర వెంకటేష్, అక్షయ తేజ, కత్తి రాజేష్, శివ కోటి సాయి, నరేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.





## ఎంపీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కు సీఎం రేవంత్ రెడ్డి

- ఈ నెల 20న మెదక్ లో నామినేషన్
- మెదక్ రాంపూర్ చౌరస్తా నుండి
- కలెక్టర్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ
- వెల్లడించిన మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ

**పటాన్ చెరు,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నామినేషన్ దాఖలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాబోతున్నట్టు అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ కొండా సురేఖ తెలిపారు. నగరంలోని శామీర్ పేటలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే, జగ్గారెడ్డి, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, మెదక్, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, నర్సాపూర్, పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిలు, డీసీసీ ప్రెసిడెంట్లు, కాంగ్రెస్ మండల, బ్లాక్, పట్టణ క అధ్యక్షులతో మంత్రి కొండా సురేఖ సమావేశమయ్యారు. మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఈ నెల 20వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నారని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా నామినేషన్ కార్యక్రమానికి ఎలా ముందుకెళ్లాలి అన్న అంశాలపై చర్చించి నేతలు, పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అలాగే ప్రజలను తరలించడం తో పాటు ఏర్పాట్ల గురించి కూడా పలు సూచనలు చేశారు. అలాగే ప్రచార పర్వానికి సంబంధించిన వ్యూహాలను వివరించారు. నియోజకవర్గస్థాయి కమిటీలతో పాటు మండల కమిటీలు వేసుకొని ముందుకెళ్లాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ కు ముందే వీటన్నింటినీ పూర్తిచేయాలని మంత్రి సూచించారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ దాఖలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.

## అకాల వర్షంతో అన్నదాత ఆగమాగం



**ఆర్మూర్, విశాల భారతి** అకాల వర్షం కురవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వరి కోతలు ఊపందుకున్న నేపథ్యంలో అకాల వర్షాలు రైతన్నను తీవ్ర నష్టం చేస్తున్నాయి. వర్షం ఎప్పుడు వస్తుందో తెలువక దిగులు చెందుతున్నారు. కల్లాలలో వరి ధాన్యాన్ని రక్షించుకోవడానికి టార్పాయిన్ పత్రాలతో కప్పుకుంటున్నారు. పండించిన పంట చేతికి వచ్చిన తరుణంలో అకాల వర్షాలు కురవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఆరుగలం పండించిన పంట చేతికి వచ్చిన సందర్భంలో ఇలా వర్షాలు కురుస్తుండటంతో ఏం చేయాలో తెలవక ఆందోళన చెందుతున్నారు. వాతావరణ శాఖ నాలుగు రోజులు వర్షాలు పడతాయని తెలపడంతో దిగులు చెందుతున్నారు.సాయంత్రం నందిపేట్ మండలంలోని మాయపూర్ గ్రామంలో వరి ధాన్యం కుప్పలను వర్షానికి తడవకుండా టర్పైన్లు కప్పుకున్నారు.



కంటోన్మెంట్ నియోజకవర్గ ఆరో వార్డ్ నందమూరి నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం వేడుకలును మాజీ బోర్డ్ సభ్యులు విద్యావతి పాండు యాదవ్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.అదే విధంగా భారతి ఏవెన్యూ, సీతారాంపురం,మహాత్మా నగర్,తిరుమల ఎంక్లేవ్, కుమ్మరిగుట్ట,కాంటాబస్తి ఆలయాల్లో సీతారాములని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందమూరి నగర్ లో ఆలయ సన్నిధిలో సుమారు ఎనిమిది వందల మందికి అన్నదాన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొని సీతారాములను దర్శించుకుని తీర్థ ప్రసాదాలను సేకరించారు.



## టెక్నోస్మానియా సన్నాహక కార్యక్రమంగా 3కె రన్

- అబ్బుర పరిచిన బైక్ స్టంట్స్ ,నృత్యాలతో అలరించిన ఫ్లాష్ మాబ్.



**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా యూనివర్సిటీ లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీలో ఏప్రిల్ 18, 19, 20 వ తేదీల్లో మూడు రోజుల పాటు జరిగే జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ టెక్నోస్మానియ2024 సందర్భంగా బుధవారం ఓయూ ఎన్సీసి గేట్ నుండి టెక్నాలజీ కాలేజ్ వరకు " ప్రతి నీటి చుక్కను పొదుపు గా వినియోగించుకుందాం "... ప్రొటెక్ట్ ఎర్త్స్ ప్రిషియస్ వాటర్ అనే నినాదం తో 3K రన్ ను నిర్వహించారు. రన్నింగ్ లో గెలుపొందిన విజేతలకు నగదు బహుతులతో పాటు సర్టిఫికేట్లు ను కళాశాల ప్రిన్సిపాల్ ప్రో. చింత సాయిలు మరియు కన్వీనర్ ప్రో. ఎస్.శ్రీను నాయక్ అందజేశారు. విద్యార్థులు ప్రస్తుతం కొన్ని రాష్ట్రల్లో హైదరాబాద్ కూడా కొన్ని ప్రాంతాల్లో నీటి ని ఎద్దడి ఎలా ఉందో వివరించారు. నీటి వృధా చేయకుండా అవసరానికి అవసరం అయిన మేరకే వినియోగించు కోవాలన్నారు.

**అబ్బుర పరిచేలా బైక్ స్టంట్స్**

టెక్నాలజీ కళాశాల ఆవరణలో ప్రొపెషనల్ బైక్ స్టంట్స్ స్టంటర్స్ తో బైక్ స్టంట్స్ నిర్వహించారు. ఈ బైక్ స్టంట్స్ పూర్తిగా స్థాయి ఆద్యంతం అలరించి,స్టంట్స్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

అనంతరం ఓయూ రేణుక ఎల్లమ్మ టెంపుల్ వద్ద "ఫ్లాష్ మాబ్ " నిర్వహించారు.

ఫ్లాష్ మాబ్ లో విద్యార్థిని విద్యార్థుల నృత్యాలు ప్రేక్షకులను బాటసారులను విశేష స్పందన లభించింది. ఇక రంగోలి,పెయింటింగ్ మరియు మెహందీ పోటీలు నిర్వహించారు. వీటిలో విద్యార్థినిలు పోటాపోటీగా పాల్గొని తమ సృజనాత్మక ఆలోచనలు ప్రాణం పోశారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీనియర్ ప్రో. చింత సాయిలు, కన్వీనర్ ప్రో. ఎస్.శ్రీను నాయక్,వైస్ ప్రిన్సిపాల్ ప్రో. వి.రమేష్ కుమార్,ప్రో. వి.వి.బసవ రావు,ప్రో. బి. రాజం ,ఫ్యాకల్టీ కో ఆర్డినేటర్స్ డా. ఏ. పరశురాములు,

డా. బి. పరమేశ్వర్లు, డా. సాదం ఐలయ్య, డా. వి. భాస్కర్, డా. కె. శ్రీనివాసులు, డా.టి.వెంకటేశ్వర్లు, డా.సునిత పల్లేటి , డా.బి.నారాయణ, డా.ధీరజ్, డా .అర్జున్, డా.టి.అజిత్, డా.అభిలాష్, డా.ఎ.విజయ్ కాంత్, డా.రవీందర్, గోపి,స్టూడెంట్ కో ఆర్డినేటర్ లు శ్యామ్ సుందర్, మాధవి, ఆకాష్, పి.అఖిల,ముకేష్, జె. సాహిత్య,ఎం.సూరి దుర్గ, ఎం. అరవింద్, కళాశాల అధ్యాపకులు ,విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## యూపీఎస్సి ఫలితాల్లో ఓయూ విద్యార్థుల హవా..

- సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థి యం.కౌశిక్ 82వ ర్యాంక్
- పొలిటికల్ సైన్స్ విద్యార్థి పి.నరేంద్ర 545 ర్యాంక్
- ప్రిన్సిపాల్స్ , హెడ్స్ శుభాకాంక్షలు



**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు మంగళవారం ప్రకటించిన సివిల్ సర్వీస్ ఫలితాల్లో ఇద్దరు విద్యార్థులు ఎంపిక ఐయ్యారు. దీనితో వారిని పలువురు ప్రొపెసర్స్ ,ఉద్యోగులు ,విద్యార్థులు అభినందించారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల లో పొలిటికల్ సైన్సు విభాగం లో పీజీ చదువుతున్న నరేంద్ర పడల 545 ర్యాంక్ సాధించారు. ఇక ఓయూ ఇంజనీరింగ్ కళాశాలలో బిఈ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థి ( 2016 2020 ) ,మెరుగు కౌశిక్ ఆల్ ఇండియా స్థాయి లో 82వ, స్థానం సాధించారు. ఇలా ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి యూపీఎస్సి సివిల్ సర్వీస్ ఎక్సమినేషన్ ఇద్దరు ఎంపిక కావడంతో విశేషం. వీరిని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో.అర్జున్ రావు కుతాడి, విభాగం హెడ్ డా.ఆర్.చంద్రు నాయక్, డైరెక్టర్ డా.చెలమల్ల వెంకటేశ్వర్లు , ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో.పైడిమర్రి. చంద్రశేఖర్ ,సివిల్ ఇంజనీరింగ్ హెడ్ ప్రో. రాజశేఖర్ లు అభినందించారు. వీరికి త్వరలోనే ఇటు కళాశాలల ,మరియు విభాగాల ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కరం చేయనున్నారు.



## ఘనంగా దేవేందర్ నగర్ లో రాములోరి కళ్యాణం

- వేదమంత్రోచ్చరణలతో మార్మోగిన కాలనీ
- పులకించిన భక్తులు..అనందడోళికలో డివిజన్ వాసులు.
- అన్నదాన కార్యక్రమం
- కళ్యాణంలో పాల్గొన్న కార్పొరేటర్లు, కమిటీ,కాలనీవాసులు

**బోడుప్పల్,విశాలభారతి:** మేళతాళాలు ,వేదమంత్రోచ్చరణలు, భక్తుల కోలాహలం, ఆధ్యాత్మిక శోభ నడుమ బుధవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ దేవేందర్ నగర్ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం లోక కళ్యాణార్థమై అంగరంగ వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో స్థానిక కార్పొరేటర్లు బొమ్మక్ కళ్యాణ్ కుమార్,దానగళ్ళ అనితా యాదగిరి దంపతులు,కాలనీ కమిటీ పాల్గొన్నారు.సీతారాముల కళ్యాణ వేడుకతో దేవేందర్ నగర్ పులకరించిపోయింది. భారీగా తరలివచ్చిన భక్తుల సాక్షిగా అర్చకులు జయజయ ద్వనాల మధ్య జగదబిరాముడి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిపించారు.ఈ సంధర్భంగా శ్రీ సీతారామ లక్ష్మణ,అంజనేయ విగ్రహాల దాత శ్రీనివాస్ గుప్తా దంపతులను కమిటి సన్మానించింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వాసూరి ఉప్పలయ్య,కాలనీ అధ్యక్షుడు దుప్పెళ్ళి భగవంత్,ప్రధాన కార్యదర్శి మరాటి మల్లేష్,కోశాధికారి దయ్యాల మహేష్,ఉపాధ్యక్షులు జోగు సుధాకర్, కాటం స్వామి,బెల్లపూరి మధు,జన్నే దర్మయ్య,బొడగళ్ల సదానంద్,దేవరాజు,మైల నర్సింహ్మా,వాసూరి యాదగిరి,దండు రమేష్,రాంపాక ఉప్పలయ్య,శంకర్,వాసూరి రాము,ఓరుగంటి బాస్కర్,మాల్ల అనిల్,అంబాల అరవింద్,చెవ్వెల్లి అశోక్,కాలనీవాసులు పెద్ద ఎత్తున్న పాల్గోన్నారు.



## లక్ష్మిమెగా టౌన్ షిప్ లో శ్రీరామ నవమి వేడుకలు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడ లక్ష్మిమెగా టౌన్ షిప్ లోని ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిపారు. సీతారాముల విగ్రహాలను భాజాభజంత్రిల మధ్య ఊరేగింపుగా తీసుకొచ్చి ఉమ్మడి ప్రతాప్ రెడ్డి యశోద ఆధ్వర్యంలో కళ్యాణం జరిపించారు. రాములవారి కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బొగ్గు శ్రీను, కార్యదర్శి మెండే కొండల్ యాదవ్, ట్రెజరర్ శివ శంకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దేప సందీప్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు జీఆర్ కరుణాకర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



వనస్థలిపురం డివిజన్ పరిధిలోని చింతలకుంట హనుమాన్ దేవాలయంలో జరిగిన శ్రీ సీతరామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్ దంపతులు, భక్తులు.



# మానాల మోహన్ ప్రత్యేక పూజలు

**బాల్కొండ, విశాల భారతి:** శ్రీరామనవమి సందర్భంగా బాల్కొండ నియోజకవర్గంలోని భీమ్‌గల్ మండలం పిప్రి గ్రామంలోని లొద్ది రామాలయంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి రాములవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని,శ్రీ సీతరాముల వారి ఆశీస్సులు ఎల్లప్పుడు ప్రజలపై ఉండాలని కోరుకున్నాని ఆయన తెలిపారు. రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ ఆయన తర్వాత మొదటిసారి పిప్రి గ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భీమ్‌గల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోదిరే స్వామి,టౌన్ ప్రెసిడెంట్ జేజే నర్సయ్య,డిసిసి డెలిగేట్ కుంట రమేష్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనంత రావు, బిసి సెల్ అధ్యక్షుడు కోరాడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

- కన్నుల పండువగా సీతారాముల కల్యాణం
- ప్రధాన ఆలయాలకు పోటెత్తిన భక్తజనం



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో శ్రీరామ నవమి వేడుకలను ప్రజలు ఎంతో వైభవోపేతంగా జరుపుకొన్నారు. వివిధ ఆలయాల్లో వేద మంత్రోచ్చరణల మధ్య కన్నులపండువగా సీతారాముల కల్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆలయాలను విద్యుత్‌కాంతులతో ముస్తాబు చేసి, సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బుధవారం సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు. భాజాభజంత్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు.

**తొర్రూరు రంగనాయకుల స్వామి ఆలయంలో...**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూరులో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోదా రంగనాయకుల స్వామి ఆలయంలో జరిగిన సీతారాముల కళ్యాణంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుగువారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సీతారాముల ఆశీస్సులతో, ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు.

**ఇంజాపూర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో...**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయం, ఆపిల్ ఎవెన్యూ కాలనీలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఈ ఉత్సవాలకు రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, తుర్కయంజాల్ మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పల్సమ్ బుచ్చయ్య గౌడ్, కౌన్సిలర్లు బొక్క రవీందర్ రెడ్డి, బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి, పలువురు నాయకులు, వివిధ కాలనీ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.





# రామాలయంలో ఎమ్మెల్యే వేముల ప్రత్యేక పూజలు

**బాల్కొండ, విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలం ఎస్సారెస్పీ పోచంపాడ్ కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా సీతా రాముల కళ్యాణోత్సవంలో సతి సమేతంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆయన భార్య నిరజా రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వంత ఖర్చులతో భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. తద నంతరం వేల్పూర్ మండలం కోమన్‌పల్లి గ్రామ రామాలయం లో,మోర్తాడ్ మండలం దోన్పాల్ గ్రామ రామాలయంలో, భీమ్‌గల్ మండలం పిప్రి గ్రామ లొద్ది రామాలయంలో రాముల వారిని దర్శనం చేసుకొని పూజలు నిర్వహించారు.



# కమనీయం శ్రీ సీతారాముల కళ్యాణం

- పట్టు వస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్మన్

**చిట్యాల, విశాలభారతి:** శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కమనీయంగా జరిగింది. చిట్యాల పట్టణ కేంద్రం శివాలయం ప్రాంగణంలో కళ్యాణ మహోత్సవాన్ని కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామచంద్ర స్వామి ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి మేళతాళాలతో వేద పండితులు వేదమంత్రోచ్చారణల మధ్య సీతమ్మవారికి శ్రీ రాములవారితో మంగళసూత్ర ధారణ తంతుని పూర్తి చేయించారు.ఆలయ ప్రాంగణం మొత్తం రామనామ స్మరణతో మార్మోగిపోయింది. చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి దంపతులు కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవ కమిటీ చైర్మన్ రంగా వెంకన్న ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం దాతలు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లీ సత్తయ్య, రెముడాల లింగస్వామి, పందిరి గీతా రమేష్, నాయకులు పందిరి శ్రీనివాస్, వనమా వెంకటేశ్వర్లు, తెరటుపల్లి హనుమంతు, పొన్నం లక్ష్మయ్య, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, పలువురు నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా సామ అభిషేక్ రెడ్డి జన్మదిన వేడుకలు

- నిద్ర సంపత్ నాయుడు ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రి లో పండ్లు పంపిణీ

**సూర్యాపేట, విశాలభారతి:** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, తుంగతుర్తి నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి సామ అభిషేక్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. అభిషేక్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నిద్ర సంపత్ నాయుడు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో రమావత్ శేఖర్ నాయక్, సురేష్, మధుకర్, మట్టం రమేష్ యాదవ్, తది రులు పాల్గొన్నారు.



# సుమలతను పరామర్శించిన మంత్రి

**నల్లగొండ,విశాలభారతి:** తిప్పర్తికి చెందిన శ్రీకాంత్ 20 రోజుల క్రితం తన భార్య సుమలత గర్భవతి కావడంతో ఆసుపత్రిలో ఉన్న తనని చూడడానికి వెళుతూ తిప్పర్తి మండలం దుప్పలపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మంత్రి తిప్పర్తి జడ్పిటిసి పాశం రామ్ రెడ్డితో ఆర్థిక సహాయాన్ని పంపించారు. అయితే ఇటీవల మృతుని భార్య సుమలత జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చేరి కవల పిల్లలకు జన్మనిచ్చింది. బుధవారం రోజు నల్లగొండ పర్యటనకు వచ్చిన రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి జిల్లా కేంద్ర ఆస్పత్రికి చేరుకొని సుమలతను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చి ధైర్యం చెప్పారు. పిల్లల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.మంత్రి వెంట మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, తిప్పర్తి జడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



# కుమ్మరుల సంక్షేమానికి పెద్దపీట

- డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్

**మరిపెడ, విశాలభారతి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మరుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోతు రాంచంద్రు నాయక్ అన్నారు.మరిపెడ పట్టణంలో బుధవారం శాలివాహన సంఘం నూతన మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన శాలివాహన సామాజిక వర్గం ఉన్నతికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.చెరువులలో మట్టి కుమ్మరుల హక్కుఅని, మట్టి అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు అలువాల ఉపేందర్ ప్రజాపతి, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకన్న, న్యాయ విభాగం జిల్లా అధ్యక్షుడు అలువాల శ్రీశైలం,మండల కార్యదర్శి దూగుంట్ల వెంకన్న, కోశాధికారి సోమయ్య,సలహాదారు మల్లయ్య,సీతారాములు,లింగమూర్తి,నాగరాజు,కృష్ణ,సురేందర్,రాజు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# రమణీయంగా సీతారామ కళ్యాణం

- వాడవాడన మార్మోగిన జై శ్రీరామ్ నినాదాలు

**మరిపెడ, విశాలభారతి:** మండలంలో ఎర్జర్ల గ్రామంలో శ్రీరామనవమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా ఆలయాలన్నింటిని పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.సీతరాముల కళ్యాణాన్ని చూసేందుకు భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయాలన్ని కిక్కిరిసిపోవడంతో ఆయా ఆలయాల కమిటీలు వేసవి సందర్భంగా చలువ పందిళ్లతోపాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటుచేశారు. సీతారాముల కళ్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న భక్తులు జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తించారు. మరిపెడ పట్టణంలోని రామాలయంలో సీతారాముల కళ్యాణ వేడుకలలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్,మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి ,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి పాల్గొని సీతారామ కళ్యాణాన్ని విక్షించారు.కల్యాణాన్ని చూసేందుకు వచ్చే భక్తులకు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంచినీరు,బెల్లం పానకం పంపిణీ చేశారు.మండలంలోని ఏడ్జెర్ల గ్రామంలో రమణీయంగా నిర్వహించిన రాములోరి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.ఆలయ భాద్యులు కేతిరెడ్డి భారతీ సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రం నుండి ప్రత్యేకంగా వచ్చిన పురోహితులు నిర్వహించిన సీతారాముల కళ్యాణం భక్తులను కనువిందు చేసింది. గుండెపూడి గ్రామంలో కోలాహలంగా నిర్వహించిన నవమి వేడుకలలో మరిపెడ సిఐ హతీరామ్ నాయక్ పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. మండలంలోని తండధర్మారం గ్రామంలో ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు నేతృత్వంలో శ్రీ రామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించి అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, గంధసిరి అంబరీష,పానుగోతు రాంలాల్,కాలం రవీందర్ రెడ్డి, కుదురుపాక విష్ణు, గంట్ల రంగారెడ్డి, ఉప్పల నాగేశ్వర రావు,నూకల సరోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల నామినేషన్లకి పటిష్ట భద్రత

**నల్లగొండ, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేపట్టామని జిల్లా యస్.పి చందనా దీప్తి ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని దానికోసం సెంట్రల్ ఫోర్స్, అర్మడ్ మరియు సివిల్ ఫోర్స్ తో మూడు అంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు, అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ పరంగా అవసరమైన అన్ని భద్రతా చర్యలు, పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల



కమీషన్ మార్గదర్శకాల ప్రకారం రిటర్నింగ్ కార్యాలయానికి 100 మీటర్ల లోపలకి అభ్యర్థి తో పాటు నలుగురు వ్యక్తులు మరియు మూడు వాహనాలకు మాత్రమే పర్మిషన్ ఉంటుందని తెలిపారు.

# 108 సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**మహబూబాబాద్, విశాల భారతి:** జిల్లాలోని మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ముఖ్య సలహాదారులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అతి దగ్గర సన్నిహితులు అయినటువంటి వేం నరేందర్ రెడ్డి పట్టణంలోని శ్రీరామనవమి దేవుని పెళ్లి కార్యక్రమానికి మరియు పలు కార్యక్రమాలకు బుధవారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 108 సిబ్బంది తమ యొక్క న్యాయపరమైన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని 108 ఉద్యోగస్తులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి లేదా పే స్కేలు జీతాలు ఇప్పించు విధముగా కృషి చేయవలసిందిగా వేడుకోని వినతిపత్రం అందజేశారు. వెంటనే వేం నరేందర్ రెడ్డి



సానుకూలంగా స్పందిస్తూ 108 సిబ్బంది సమస్యలు ఇదివరకే మా దృష్టికి రావడం జరిగిందని న్యాయం జరిగే విధంగా ప్రయత్నిస్తాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులపై ముమ్మర తనిఖీలు

- ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో సి.ఎం.ఆర్ రైస్ అందించని కొన్ని రైస్ మిల్లులపై ముమ్మర తనిఖీలు నిర్వహించి పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందించామని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 న పెండింగ్ సి.ఎం.ఆర్. రైస్ మిల్లులపై నియమించిన విజిలెన్స్ అండ్ టాస్క్ ఫోర్స్ టీమ్స్ ముమ్మర తనిఖీలు చేసి పెద్దమొత్తంలో తేడాలను గమనించి, పూర్తి నివేదిక అందించారని తెలిపారు. తిరుమలగిరి, కోదాడ మిల్లులపై ఎఫ్.ఐ. ఆర్ నమోదు చేశామని , ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్లక్ష్యంగా వ్యవహరించిన మిల్లు యాజమాన్యాలపై ప్రభుత్వ నిర్ణయం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు. సూర్యాపేట జిల్లాలోని ప్రతి మిల్లు యొక్క నివేదికలను ప్రభుత్వానికి పంపించడం జరిగిందని ఇంకా కొన్ని మిల్లుల్లో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, పెండింగ్ సి.ఎం.ఆర్. అందించకపోతే అట్టి వాటిపై కఠిన చర్యలు తీసుకోనబడతాయని తెలిపారు.






శ్రీరామనవమి సందర్భంగా బి.యన్ రెడ్డి,హస్తినాపురం శ్రీనివాస కాలనీలలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, మహేష్ గౌడ్, సుధీర్, కామేష్, సురేష్,దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- సిపిఐ నాయుడు డిమాండ్

**పాలకీడు, విశాలభారతి:** జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా పాలకవీడు మఠంపల్లి ఉమ్మడి మేళ్లచెరువు మండలాల్లో నెలకొని ఉన్న పోడు భూముల రైతుల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఆయన పాలకవీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్యతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.. ఎవరు అధికారంలోకి వచ్చినా, రైతులకు పట్టాలిస్తామని చెప్పుతూనే వస్తున్నారని కానీ నూటికి నూరు శాతం మంది పోడు భూముల రైతులకు పట్టాలు ఇవ్వలేదని, పోడు కొట్టుకుని జీవిస్తున్న రైతాంగం పట్టాలు లేకపోవడంతో వారు దశాబ్ద కాలంగా రైతుబంధు రైతు బీమా పథకాలకు దూరం కావలసి వచ్చిందని గత ముఖ్యమంత్రి ఎన్నికలు వచ్చిన ప్రతిసారి పోడు భూములకు పట్టాలిస్తామని నిత్యం అబద్ధాలతో కాలక్షేపం చేశారని కనీసం ఇప్పుడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వమైనా పోడు భూముల రైతులకు అండగా నిలవాలని ఆయన కోరారు, పాలకవీడు మండలంలో గిరిజనులు అధిక సంఖ్యలో నివసిస్తారని వారి పిల్లలను బడి బయట ఉండకుండా బడిలో చేర్పించే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని పాలకీడు



మండలంలో ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రలకు సొంత భవనాలు నిర్మించాలని అలాగే ఆరోగ్య ఉప కేంద్రాలు నూతనంగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు నిర్మించి తరచూ అధికారులు ఆకస్మిక తలిఖీలు చేస్తూ సిబ్బంది క్రమం తప్పకుండా విధులకు హాజరయ్యేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పణ

**ఆర్మూర్, విశాల భారతి** శ్రీరామనవమిని పురస్కరించుకొని బుధవారం ఆర్మూర్ మండల కేంద్రంలోని సిద్దుల గుట్ట ఆర్మూర్ లో గల సీతారాముల కళ్యాణానికి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరి పైన శ్రీరాముడి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వాతి సింగ్ బబ్లు, రవి, బైండ్ల ప్రశాంత్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## వసంత నవరాత్రుల పూర్ణహుతి హోమం

- **నీలం మధు ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా మహా యజ్ఞం**

**పటాన్ చెరు,విశాలభారతి:** మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ఆధ్వర్యంలో పటాన్ చెరు మండలం చిట్కూల్ గ్రామంలో వసంత నవరాత్రుల పూర్ణహుతి హోమాన్ని వేద పండితులు శ్రీరామనవమి సందర్భంగా జరిపించారు. వసంత నవరాత్రుల పూర్ణహుతి హోమంలో ఎంపీ అభ్యర్థి నీలం మధు బుధవారం సతీసమేతంగా పాల్గొన్నారు. లోకంలో ఉండే జనులు సుభిక్షంగా ఉండేందుకు నీలం మధు ఆధ్వర్యంలో యజ్ఞం జరిపించారు. ఇందులో భాగంగా ఉగాది నుంచి మొదలు 11 రోజులు శ్రీరామనవమి వరకు వేద పండితులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పదకొండు రోజులుగా జరుగుతున్న మహా యజ్ఞ కార్యక్రమం బుధవారం లక్ష పుష్పార్చనతో ముగిసింది. ప్రజలు సుభిక్షంగా ఉండి, వారికి సిరి సంపదలు సంపదలు కలుగాలని ప్రత్యేకంగా హోమం జరిపించడం జరిగిందని నీలం మధు తెలిపారు. హోమంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఓబీసీ జిల్లా అధ్యక్షుడుని సన్మానం

**దేవరుప్పుల, విశాలభారతి**: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చిన ఓబీసీ జిల్లా అధ్యక్షుడు లోకుంట్ల ప్రవీణ్ ను శాలువాతో సన్మానించి ఆహ్వానించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు. వారి వెంట ఎంపిటిసి మహ్మద్ జాకీర్,సీనియర్ నాయకులు కాసారపు ధర్మా రెడ్డి,ఓడపెల్లి రవీందర్, బోనగిరి యాకస్వామి,రెడ్డి రాజుల రమేష్,చిలుకూరి చంద్రమౌళి,రాజేందర్ నాయక్,సురంజన్ రెడ్డి,మహ్మద్ షబ్బీర్,ఆకుల సోమనరసయ్య, జగ్రాం,తదితరులున్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

**ఆర్మూర్, విశాల భారతి** శ్రీరామనవమి సందర్భంగా నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ నియోజకవర్గంలో శ్రీ సీతారాముల ఆలయాలు అంగరంగ వైభవంగా సుందరంగా అలంకరించారు. పలు ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. శ్రీరామ నామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి. నందిపేట్ మండల కేంద్రంలో నందిపేట్, షాపూర్, ఉమ్మేడ, బాద్గుణ గ్రామాలలో పండితులు పనింద్ర శర్మ ఆధ్వర్యంలో శ్రీరాముని కల్యాణోత్సవం కన్నుల పండుగ సాగింది. శ్రీరామ భక్తుడు కేతటి గంగారెడ్డి ఇంటి వద్ద యజ్ఞం చేశారు. ఆపై భక్తులకు అన్న సత్రం నిర్వహించారు. కల్యాణోత్సవం తిలకించడానికి గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. బాద్గుణ గ్రామంలో భక్తుల దాహార్తిని తీర్చడానికి తారు కార్తీక్ ఉచితంగా నీటి సదుపాయాన్ని కల్పించారు.



## బండలగూడలో కనులపండువగా సీతారాముల కళ్యాణం

- **కిటకిటలాడిన ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం**
- **పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్**

**పటాన్ చెరు,విశాలభారతి:**పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బండలగూడలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ నేత నాలకంటి యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, ప్రజల సమక్షంలో బండలగూడలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవం కనులపండువగా జరిగింది. భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆలయం కిటకిటలాడింది. యాదగిరి యాదవ్ కుటుంబ సమేతంగా తన ఇంటి నుండి పట్టు వస్త్రాలతో ఆలయం వరకు ఊరేగింపుగా వచ్చి స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత గూడెం మధుసూదన్ రెడ్డి, యూపీ మాజి ఎమ్మెల్యే మనోజ్ సింగ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సిపిఎం అభ్యర్థిని గెలిపించండి

**చిట్యాల, విశాలభారతి:** భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి యం డి జహంగీర్ ని అత్యధిక ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్, అవిశెట్టి శంకరయ్య లు కోరారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో బుధవారం నాడు సిపిఎం అభ్యర్థి జహంగీర్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి జిల్లా కేంద్రంలో ఈ నెల 19 వ తేదీన వేయనున్న నామినేషన్ కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. నామినేషన్ అనంతరం రోడ్ షో,సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సభకు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బి వి రాఘవులు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మాదరబోయిన వెంకన్న, వివిధ ప్రజా సంఘాల నాయకులు అవిశెట్టి నర్సింహా, చిర్రబోయిన గట్టయ్య, వెంకన్న, రాములు, పెరుమాళ్ళ విజయ్, అవిశెట్టి కిరణ్, బొడ్డు లింగస్వామి, మాదరబోయిన గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణం కమనీయం శ్రీ సీతారాముల కళ్యాణం

**ధర్పల్లి విశాల భారతి:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామ స్వామి, లక్ష్మణ, ఆంజనేయ స్వాములకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు ఆలయ కమిటీ సమర్పించారు. శ్రీ సీతారాముల లక్ష్మణ, ఆంజనేయ స్వాములకు మూర్తులను కళ్యాణ మండపానికి భాజా భజంత్రీలతో తీసుకువచ్చి ఆలయ అర్చకులు, భక్తులతో కలిసి అంగరంగ వైభవంగా కనుల పండుగగా శ్రీసీతా,రామచంద్ర స్వామి కళ్యాణం నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో కళ్యాణంలో కూర్చొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో మండలంలో గల అన్ని గ్రామాల భక్తులు పాల్గొని దేవుని కృపకు పాత్రులు అయ్యారు.



## కీసరలో కన్నుల పండుగ సీత రాముల కళ్యాణం

**విశాలభారతి,కీసర:** కీసరలో కన్నుల పండుగ సీత రాముల కళ్యాణం నిర్వహించిన ఆలయ ఛైర్మన్ నాయకాపు వెంకటేష్ ముదిరాజ్.ఎన్నో ఏండ్ల క్రితం కీసరలో అక్కన్న మాదన్న లు కట్టించిన సీత రాముల ఆలయం ఉంది.అయితే ఇటీవల ఇట్టి ఆలయాన్ని దాతల సహకారంతో పునర్నిర్మాణం చేసిన ఆలయ ఛైర్మన్ అలాగే కమిటీ సభ్యులు.కొత్తగా నిర్మించిన రామాలయంలో సీత రాముల కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు.గ్రామ పురోహితుడు ప్రభాకర్ పంతులు ఇంటి నుండి ఉత్సవ మూర్తులు అయిన సీతా రాములను కళ్యాణ మండపంకు తీసుకొస్తారు. అలాగే గ్రామ పంచాయతీ నుండి తలంబ్రాలు,పట్టు వస్త్రాలు,ఆవుసుల సుధాకర్ ఇంటి నుండి పుస్తే మెట్టలు తీసుకొచ్చి స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తారు.ఈ కల్యాణాన్ని చూడడానికి గ్రామంలోని ప్రజలు ప్రతి ఏటా చూడడానికి వస్తారు.స్వామి వారి కళ్యాణం అనంతరం అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కీసర మండలం సహకార సంఘం ఛైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్ ముదిరాజ్,మాజీ ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ కుమార్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రమేష్ గుప్త ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**దేవరుప్పుల, విశాలభారతి:** కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు దేవరుప్పుల మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆద్వర్యంలో పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన యశస్విని రెడ్డి. పార్టీలో చేరిన వారు దుద్దుల సత్తయ్య,ఓడ పెల్లి అంజయ్య,రామిండ్ల సోమ నర్శయ్య,చింత చంద్రమ్మ,మొల్గూరి సత్తయ్య,మొల్గూరి యాదగిరి, మొల్గూరి అశోక్,కట్ట రమణారెడ్డి,మారాటీ రాములు,లింగాల భాస్కర్,మరాఠీ శ్రీను, ఎళ్ళబోయిన భిక్షపతి,రెడ్డి రాజుల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని సన్మానించిన నాయకులు

**నకిరేకల్, విశాలభారతి:**నకరేకల్ శ్రీనివాస గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సభ లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి లని ఎస్సీ విభాగం జిల్లా కన్వీనర్ బోడ స్వామి గజమాలతో సన్మానించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్, పోకల అశోక్, పోకల యేసు రత్నం, పాల శివ గంగారం గణేష్, చిత్రగంటి యాదయ్య పాల యాదయ్య, పాల మోష తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముడి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు,విశాలభారతి:**శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకొని పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవం, ప్రత్యేక పూజ కార్యక్రమాలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. సీతారాముడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.






**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం లో మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి,డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని స్వాముల వారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి స్వామివారి ఆశీర్వాదాలు స్వీకరించారు.అనంతరం భారతీ సిమెంట్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం వితరణ కార్యక్రమం లో పాల్గొన్నారు.**



## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

- **హాజరైన అశేష భక్త జనం**

**దేవరుప్పుల, విశాలభారతి:** సింగరాజు పల్లి గ్రామంలోని శ్రీ భక్త హనుమాన్ దేవాలయం వద్ద బుధవారం శ్రీరామనవమి సందర్భంగా శ్రీరామ కమిటీ ఆధ్వర్యంలో సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా అంగరంగ వైభవంగా జరిగింది. పురోహితులు నరేష్ శర్మ పెండం ప్రసాద్ వేద మంత్రోత్సవాల మధ్య జరిగిన సీతారామచంద్ర స్వామి కళ్యాణాన్ని అధిక సంఖ్యలో హాజరైన అశేష భక్తజనం ప్రత్యక్షంగా వీక్షించి పునీతులయ్యారు.ఈ సందర్భంగా శ్రీరామ కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని ఇన్ని సంవత్సరాల నుండి దాతల సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆలయానికి పోటెత్తారు. అనంతరం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఇప్ప పృథ్వీ రెడ్డి, భక్తులు స్వీకరించారు. పూల పందిరి జడ్డంగి సర్వయ్య, టెంటు మెటీరియల్ మేకపోతుల నరసింహ, వాటర్ జోగు మహేందర్, దాతలుగా సహకరించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ కమిటీ అధ్యక్షుడు కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, నోముల వీరన్న, గర్దాస్ దామోదర్, కొండ పరశురాం రెడ్డి, చిన్న వీరన్న, జటంగి వినయ్, ఇప్ప రాజు, బిక్షపతి, దాస గాని బిక్షపతి లక్ష్మయ్య, కత్తుల సోమిరెడ్డి, మంగ సారయ్య, బెల్దే అనిల్, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# విక్రమ్ బర్త్ డే స్పెషల్ 'తంగలాన్' గ్లింప్స్ రిలీజ్

చియాన్ విక్రమ్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ "తంగలాన్". ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. స్టూడియో గ్రీన్, జియో స్టూడియోస్ బ్యానర్స్ పై ప్రొడ్యూసర్ కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. ఇవాళ చియాన్ విక్రమ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు బర్త్ డే విశెస్ చెబుతూ "తంగలాన్" సినిమా నుంచి స్పెషల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ సినిమా కోసం విక్రమ్ ఎంతగా కష్టపడ్డాడో ఈ గ్లింప్స్ చూపించింది. అలాగే విక్రమ్ ఎలా తన పర్ ఫార్మెన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ తో ఎలా మెస్మరైజ్ చేయబోతున్నాడో ఈ వీడియోతో తెలుస్తోంది. "తంగలాన్" సినిమా కోసం విక్రమ్ మారిపోయిన తీరు ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఈ గ్లింప్స్ రిలీజ్ సందర్భంగా దర్శకుడు పా. రంజిత్ మాట్లాడుతూ - "తంగలాన్" సినిమాను చరిత్రలో జరిగిన కొన్ని యదార్థ ఘటనల నేపథ్యంతో తెరకెక్కిస్తున్నాం. ఆ అడ్వెంచర్ స్టోరీని రూపొందించడంలో హీరో విక్రమ్ తో పాటు మూవీ టీమ్ నాకు ఎంతో సపోర్ట్ చేసింది. ప్రముఖ ప్రొడక్షన్ కంపెనీ జియో స్టూడియోస్ "తంగలాన్" సినిమా కోసం స్టూడియో గ్రీన్ తో చేతులు కలపడం సంతోషంగా ఉంది. జియో స్టూడియోస్ రాకతో మా సినిమా గ్లోబల్ ఆడియెన్స్ కు మరింతగా రీచ్ అవుతుందని ఆశిస్తున్నాం. హీరో విక్రమ్ "తంగలాన్" సినిమా కోసం ఎంతగా కష్టపడ్డారో ఈ గ్లింప్స్ మీకు చూపిస్తుంది. అన్నారు. "తంగలాన్" సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగాఈ సినిమా రూపొందింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే పాన్ ఇండియా లాంగ్వేజెస్ తో పాటు వరల్డ్ వైడ్ రిలీజ్ కు సిద్ధమవుతోంది.

# "ఆదిశక్తి" సేవా సంస్థను లాంఛ్ చేసిన హీరోయిన్ సంయుక్త మీనన్



స్టార్ హీరోయిన్ సంయుక్త నిస్సహాయులైన మహిళలకు అండగా నిలబడేందుకు ముందుకొచ్చింది. సమాజంలో వారు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలకు తన వంతు పరిష్కారం సూచించేందుకు, సహాయం అందించేందుకు ఈ స్టార్ హీరోయిన్ అడుగు ముందుకు వేసింది. ఇవాళ శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఆదిశక్తి అనే సేవా సంస్థను అనౌన్స్ చేసింది. ఈ సంస్థ ద్వారా మహిళలకు అనేక రంగాల్లో సహకారం అందించబోతోంది. మహిళలకు సమాన అవకాశాలు కల్పించి వారిని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడపాలనే లక్ష్యంతో ఆదిశక్తి సంస్థను స్థాపించింది సంయుక్త. అన్ని వయసుల మహిళలకు ఈ సంస్థ చేయూతనివ్వనుంది. విద్య, ఉపాధి, శిక్షణ, ఆరోగ్యం వంటి విషయాల్లో మహిళలకు సపోర్ట్ గా నిలవనుంది ఆదిశక్తి సంస్థ. మహిళలు ఆత్మగౌరవంతో జీవించాలని, అన్ని రంగాల్లో తమ గొంతు వినిపించాలనేది ఆదిశక్తి సంస్థ ఉద్దేశమని సంయుక్త తెలిపింది.

# శ్రీవిష్ణు హీరోగా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్.. 60% షూటింగ్ పూర్తి



వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తున్న యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో శ్రీవిష్ణు రీసెంట్‌గా సామజవరగమన, ఓం భీమ్ బుష్ చిత్రాలతో వరుస విజయాలను అందుకున్న సంగతి తెలిసిందే. ఈయన తన తదుపరి చిత్రాన్ని ఈరోజు ప్రకటించారు. హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ తెరకెక్కుతోంది. లైట్ బాక్స్ మీడియా, పిక్చర్ పర్‌ఫెక్ట్ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్స్‌పై సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'సామజవరగమన' చిత్రంలో శ్రీవిష్ణుకి జంటగా నటించిన రెబా జాన్ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. ఈ ఎగ్జయిటింగ్ థ్రిల్లర్ ఇప్పటికే 60 శాతం చిత్రీకరణను పూర్తి చేసుకుంది. మేకర్స్ వీలైనంత త్వరగా సినిమాను పూర్తి చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇంకా ఈ చిత్రంలో వీర్ ఆర్యన్, అయ్యప్ప శర్మ, సుదర్శన్, రచ్చ రవి తదితరులు కీలక పాత్రలు పోషించారు. హీరో శ్రీవిష్ణు కెరీర్ ప్రారంభం నుంచి డిఫరెంట్ జోనర్ సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తూ వస్తున్నారు. ఇప్పుడు లైట్ బాక్స్ మీడియా, పిక్చర్ పర్‌ఫెక్ట్ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్స్‌పై హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో చేస్తోన్న సినిమా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్. ఇంట్రెస్టింగ్ పాయింట్‌తో తెరకెక్కుతోంది. విద్యాసాగర్ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. కాల భైరవ సంగీతం అందిస్తోన్న ఈ చిత్రానికి శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా,మనీషా ఎ.దత్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలను వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.



# 'సీతా కల్యాణ వైభోగమే' టీజర్‌ను రిలీజ్ చేసిన తెలంగాణ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి


సుమన్ తేజ్, గరీమ చౌహాన్ హీరో హీరోయిన్లుగా డ్రీమ్ గేట్ ప్రొడక్షన్స్ పతాకంపై సతీష్ పరమవేద దర్శకత్వంలో రాచాల యుగంధర్ నిర్మించిన చిత్రం 'సీతా కళ్యాణ వైభోగమే'. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 26న భారీ ఎత్తున విడుదల చేయనున్నారు. ఈ మేరకు చిత్రయూనిట్ ప్రమోషనల్ కార్యక్రమాలు పెంచేసింది. తాజాగా ఈ మూవీ టీజర్‌ను తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు మరియు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గార్ల చేతుల మీదుగా విడుదల చేయించారు. నల్ల నల్ల నీళ్లలోనా తెల్లని చేప అంటూ బ్యాక్ గ్రౌండ్‌లో పాట.. హీరో హీరోయిన్లు పరిచయం, గ్రామీణ వాతావరణం, ఊరు అందాలను ఓ పెన్ చేస్తూ టీజర్‌ను ప్రారంభించారు. ఆ వెంటనే గోవాకు లొకేషన్ మార్చేశారు. అటుపై యాక్షన్ సీక్వెన్స్‌ను, గగన్ విహారి విలనిజాన్ని చూపించారు. 'నా పెళ్లాం లేచిపోయింది.. సీత నాది' అంటూ విలన్ చెప్పిన డైలాగ్స్, చేజింగ్, యాక్షన్ సీక్వెన్స్ బాగున్నాయి. 'సీతమ్మ లేని గుడి రాముడి గుడే కాదు.. గుడిని మూసేయండి' అని చెప్పే డైలాగ్.. ఆ తరువాత చూపించిన యాక్షన్ సీక్వెన్స్, హీరో వీరోచిత పోరాటాలు అదిరిపోయాయి. 'సీత ఎప్పటికీ రాముడిదే' అంటూ టీజర్ చివర్లో హీరో చెప్పిన డైలాగ్ ఆకట్టుకునేలా ఉంది. ఇక ఈ టీజర్‌ను రిలీజ్ చేసిన అనంతరం మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. 'టీజర్ చాలా బాగుంది. సినిమా టీంకు ఆల్ ది బెస్ట్. ఈ చిత్రం పెద్ద విజయాన్ని సాధించాల'ని కోరుకున్నారు. ఈ టీజర్‌లో చరణ్ అర్జున్ ఇచ్చిన మ్యూజిక్ బాగుంది. ఇక కెమెరామెన్ పరుశురామ్ సహజమైన లొకేషన్లలో, ఎంతో సహజంగా సినిమాను తెరకెక్కించినట్టుగా కనిపిస్తోంది. అన్ని అంశాలు జోడించి తీసిన ఈ మూవీ కుటుంబ సమేతంగా చూసేలా ఉంది. ఏప్రిల్ 26న ఈ చిత్రం భారీ స్థాయిలో విడుదల కానుంది.



# సామ్ ఫోటో షూట్.. డీసెంట్ వర్సెస్ బోల్డ్



సమంత రూత్ ప్రభు ఇటీవలే నటనలో తన కంబ్యాక్ గురించి ఘనంగా ప్రకటించింది. కెరీర్ పరంగా బిజీ అయ్యేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, వరుస చిత్రాల్లో నటిస్తానని తెలిపింది. సిటాడెల్ ప్రమోషన్స్ తో ప్రారంభమైన సామ్ తదుపరి వేరొక భారీ చిత్రాన్ని ప్రకటిస్తుందని అభిమానులు ఆసక్తిగా వేచి చూస్తున్నారు. అయితే సామ్ నుంచి ఆ ప్రకటన వెలువడే వరకూ సోషల్ మీడియాల్లో అభిమానులను యంగేజ్ చేసేందుకు వేడెక్కించే ఫోటోషూట్లతో దూసుకొస్తోంది. ఇటీవల వరుస ఫోటోషూట్లతో సామ్ స్పీడ్ పెంచింది. బోల్డ్ ఫోటోషూట్లతో ఆశ్చర్యపరుస్తోంది. తాజాగా మరో స్పెషల్ బోల్డ్ ఫోటోషూట్ తో ఆకట్టుకుంది. సమంత వైట్ అండ్ క్రీమ్ కలర్ బ్లేజర్ ధరించి బాటమ్ లెస్ లుక్ తో గుబులు రేపింది. ఎంపిక చేసుకున్న కాస్ట్యూమ్ కి తగ్గట్టే చేతికి గడియారాలు మ్యాచ్ అయ్యాయి. సామ్ స్టన్నింగ్ లుక్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. మయోసిటిస్ నుండి కోలుకున్న తర్వాత సమంతా పూర్తి ఫిట్ లుక్ కోసం చాలా ప్రయత్నించింది. దానికోసం గ్యాప్ తీసుకుంది. ఈ వ్యూహం బాగానే వర్కవుటైంది. తదుపరి అమెజాన్ ప్రైమ్ వెబ్ సిరీస్, సిటాడెల్: హనీ బన్నీ విడుదల కోసం సమంత వేచి చూస్తోంది. హనీ బన్నీ ప్రచారం కోసం సామ్ సిద్ధమవుతోంది. అలాగే సల్మాన్ ఖాన్ సరసన తదుపరి చిత్రంలో నటించే అవకాశం ఉందని ఇంతకుముందు కథనాలొచ్చాయి. కానీ ఇంకా అధికారికంగా ఎలాంటి ప్రకటనా లేదు. తాప్సీ నిర్మాణ సంస్థలోను సమంత నటిస్తుందని కథనాలొస్తున్నాయి.



# డ్రీం క్యాచర్

## ఫస్ట్ లుక్ పోస్టర్స్ విడుదల !

పోస్టర్స్ చూస్తుంటే కొత్త దర్శకుడి గా కొత్త నిర్మాణ సంస్థ తీసిన సినిమా అనిపించడం లేదని, హీరోగా అందరు కొత్త గా చేసిన ఈ సినిమా కి చాలా మంచి భవిష్యత్ ఉందని "డ్రీం క్యాచర్ " డ్రీమ్ బేసిడ్ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ . ఫస్ట్ లుక్ మరియు టీజర్ విడుదల వేడుకలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రముఖులు , బెస్ట్ విషెష్ తెలిపారు . సి ఎల్ మోషన్ పిక్చర్స్ పతాకంపై సందీప్ కాకుల ప్రొడ్యూసర్ గా మరియు నిర్మాణం సారధ్యం లో ప్రశాంత్ కృష్ణ, అనీషా ధామ , శ్రీనివాస్ రాంరెడ్డి , ఐశ్వర్య హోలక్కల్ , సందీప్ కాకుల నిర్మించిన "డ్రీం క్యాచర్ " చిత్రం ఫస్ట్ లుక్ విడుదల వేడుక హైద్రాబాద్ లోని ఫిలిం ఛాంబర్ లో ఘనంగా జరిగింది. సందీప్ కాకుల టాలెంటెడ్ డైరెక్టర్ తెలుగు తెరకు పరిచయమవుతుండడం సంతోషదాయకమని, ఫస్ట్ లుక్ లో, టీజర్ లో సక్సెస్ కళ ప్రస్ఫుటంగా కనిపిస్తోందని ఈ సందర్భంగా అతిధులు పేర్కొన్నారు. "డ్రీం క్యాచర్ " చిత్రాన్ని తన కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో తనే దర్శకుడిగా, మరియు ప్రొడ్యూసర్ గా తెరకెక్కించానని, ఈ ఏడాది మంచి చిత్రం గా నిలిచే చిన్న చిత్రాల జాబితాలో సూపర్ చిత్రంగా మలచిన "డ్రీం క్యాచర్ " చిత్రం కచ్చితంగా చేరుతుందని, క్లైమాక్స్ చిత్రీకరించి తీరు చూస్తే హౌరా అనిపించే విధంగా ఉంటుంది అని చెప్పారు. "డ్రీం క్యాచర్ " చిత్రంలో నటించడం చాలా సంతృప్తినిచ్చిందని నటులు ప్రశాంత్ కృష్ణ, పేర్కొన్నారు. ఇందులో నటించే అవకాశం ఇచ్చిన దర్శకుడు కి హీరోయిన్ అనీషా ధామ కృతజ్ఞతలు తెలిపారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.